# సమస్త ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక :102 శుక్రవారం 27-02-2026 పేజీలు : 12 వెల : 2/-




## కేటీఆర్, హరీశ్‌రావువి అన్నీ అబద్ధాలే: కాళేశ్వరం వైఫల్యాలపై మంత్రి పొంగులేటి



2

- ప్రాజెక్టులపై కేటీఆర్, హరీశ్ వ్యాఖ్యలు వాస్తవ దూరమన్న పొంగులేటి
- లక్ష కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యమని విమర్శ
- రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని వ్యాఖ్య

## ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో అమెరికా ఒత్తిడి- ట్రేడ్ డీల్ వల్ల మన రైతులే బలి



2

- భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- ట్రేడ్ డీల్ వల్ల భారత రైతులు బలి అవుతున్నారని ఆరోపణలు

# టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం

- తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరు
- తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరన్న సీఎం
- సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని వ్యాఖ్య
- టీజీపీఎస్సీ ప్రక్షాళన చేశామని స్పష్టీకరణ

స్వాతంత్ర్యానంతరం నల్గొండ పార్లమెంటు నుంచి రావి నారాయణరెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచారని అన్నారు. బూర్గుల రామకృష్ణరావు, పీవీ తెలంగాణ నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారన్నారు. గ్రూప్-1 పరీక్షలను నిర్వహించి నియామక పత్రాలను అందిస్తున్నామన్న సీఎం ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్మకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టామన్నారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అభ్యర్థుల తరపున పోరాటం చేశామని గుర్తుచేశారు. కోర్టుల్లో వాదనలు బలంగా వినిపించామన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా భావిస్తుందన్నారు.



2



2లో

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం: కేటీఆర్

- వెలుగుమట్ల భూదాన్ భూ బాధితులను కలిసిన కేటీఆర్
- 60 ఎకరాల భూమిపై ముగ్గురు మంత్రుల కన్ను పడిందని ఆరోపణ
- పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చేశారని మండిపాటు



2లో

## పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ.. వేల కోట్లతో పార్కులా?: రేవంత్ సర్కార్‌పై ఈటల ధ్వజం

- మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని ఈటల మండిపాటు
- పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వకపోగా, ఉన్న నీడను లాక్కుంటున్నారని విమర్శ
- ఈ పరిణామాలపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్



2లో

## భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు..

- మైత్రి మరింత బలపడిందన్న మోదీ, నెతన్యాహు
- భారత్-ఇజ్రాయెల్ బంధం 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి ఏఐ, క్వాంటం టెక్నాలజీపై కొత్త ఒప్పందం.. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు
- సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ సంఖ్యను 100కి పెంచాలని నిర్ణయం
- తమ బంధం ప్రతి సవాల్‌ను తట్టుకుని నిలిచిందన్న ప్రధాని మోదీ
- ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడతామని ఇరు దేశాల స్పష్టీకరణ

## సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశం..



2లో

- ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాల్సిందే!
- కంటెంట్ క్రియేటర్లతో ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాలని సోషల్ మీడియాకు కేంద్ర మంత్రి సూచన
- జర్నలిస్టులు, మీడియా సంస్థలతో పాటు అందరికీ న్యాయమైన వాటా దక్కాలన్న అశ్విని వైష్ణవ్
- డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని వెల్లడి
- డీప్‌ఫేక్‌లు, ఏఐ కంటెంట్‌పై ఇప్పటికే నిబంధనలు కఠినతరం చేస్తున్న కేంద్రం

## బిల్ గేట్స్ వ్యవహారంపై మస్క్ సంచలన వ్యాఖ్యలు

- "కర్మ ఈజ్ రియల్" అంటూ కామెంట్ చేసిన టెస్లా చీఫ్
- రష్యన్ మహిళలతో బిల్ గేట్స్ అఫైర్స్ వార్తలపై కామెంట్
- టెస్లా షేర్లపై రూ.4 వేల కోట్ల బెట్టింగ్ చేసిన గేట్స్ పై ఆగ్రహం








2లో

## విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.. టికెట్ రద్దుపై డీజీసీఏ కొత్త రూల్స్

- విమాన టికెట్ బుక్ చేశాక 48 గంటల్లో ఫ్రీగా రద్దు లేదా మార్పు
- దేశీయ ప్రయాణానికి 7 రోజులు, అంతర్జాతీయ ప్రయాణానికి 15 రోజుల ముందు వర్తింపు
- విమానయాన సంస్థల వెబ్‌సైట్లలో బుక్ చేసిన టికెట్లకే ఈ సదుపాయం
- టికెట్ రద్దు చేస్తే పన్నులు, ఇతర ఛార్జీల వాపసు తప్పనిసరి
- పేరు తప్పుగా పడితే 24 గంటల్లోపు ఛార్జీల్లేకుండా సరిచేసుకునే అవకాశం

## ఆ ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం లేదు: సీఎం చంద్రబాబు

- పోలవరం-నల్లమల అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ లాభమేనన్న సీఎం చంద్రబాబు
- వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధం
- నీళ్లు రాకుండానే వెలిగొండకు రిబ్బన్ కట్ చేసి గత పాలకులు క్రెడిట్ కొట్టేశారు
- రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై త్వరలోనే బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడి



2లో

# భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు..

భారత్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు ప్రతి సవాల్‌ను తట్టుకుని కాలపరీక్షకు నిలిచాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన ఈ బంధం ఎంతో బలమైనదని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని 'శాంతి, ఆవిష్కరణ, శ్రేయస్సు కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. జెరూసలేంలో గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడారు. అంతకుముందు ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) జరిగాయి.

కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో సహకారాన్ని వేగవంతం చేసేందుకు 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌షిప్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలను వినియోగించేందుకు ఒప్పందం కుదరడం సంతోషంగా ఉందన్నారు.

వ్యవసాయ రంగంలో సహకారానికి సుదీర్ఘ చరిత్ర ఉందని, దీన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. ఇజ్రాయెల్ సహకారంతో భారత్‌లో ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయవంతం కావడంతో, వాటి సంఖ్యను 100కు పెంచనున్నట్లు వెల్లడించారు. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇస్తామని పేర్కొన్నారు.

ఉగ్రవాదంపై ఇరు దేశాల వైఖరి స్పష్టంగా ఉందని, దానికి ప్రపంచంలో చోటు లేదని మోదీ స్పష్టం చేశారు. గాజా శాంతి ప్రణాళిక ద్వారా శాంతికి మార్గం ఏర్పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇచ్చిందని పునరుద్ఘాటించారు. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ చారిత్రక గడ్డపై అడుగుపెట్టడం గర్వంగా, భావోద్వేగంగా ఉందని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ 'క్నెస్సెట్'లో ప్రసంగించే అవకాశం కల్పించినందుకు, స్పీకర్ మెడల్‌తో సత్కరించినందుకు నెతన్యాహుకు, ఇజ్రాయెల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

**మోదీ పర్యటన చిన్నదే అయినా అద్భుతం: నెతన్యాహు ప్రశంసలు**

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన చిన్నదే అయినప్పటికీ, అది అసాధారణంగా ఫలవంతమైందని, హృదయాలను కదిలించిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. గురువారం జెరూసలేంలో ఇరు నేతల మధ్య చర్చల అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఇది ఒక అద్భుతమైన పర్యటన. పర్యటన ముగింపు కూడా అంతే అద్భుతంగా ఉంది. నిన్న ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెస్సెట్'లో మోదీ చేసిన ప్రసంగం అందరి కళ్లను చెమర్చేలా చేసింది" అని నెతన్యాహు ప్రశంసించారు. ఇరు దేశాల్లోని ప్రతిభావంతుల మధ్య సహకారం గురించి చర్చించామని, వాటిని నిర్దిష్ట ప్రణాళికలుగా మారుస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా భారత్‌లో ప్రభుత్వ స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. ఇది ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం చాలా సమర్థవంతంగా పనిచేస్తోందని నెతన్యాహు కితాబిచ్చారు. "ఆవిష్కరణలను అందిపుచ్చుకున్న వారికే భవిష్యత్తు ఉంటుంది. భారత్, ఇజ్రాయెల్ గర్వించదగిన ప్రాచీన నాగరికతలు. భవిష్యత్తును అందిపుచ్చుకోవడానికి మేం నిశ్చయించుకున్నాం. కలిసికట్టుగా మరింత అభివృద్ధి సాధించగలం" అని అన్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్, ప్రెసిషన్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరి సామర్థ్యాన్ని వెలికితీయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్ చేరుకున్న ప్రధాని మోదీకి నెతన్యాహు దంపతులు ఘన స్వాగతం పలికారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

# ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో అమెరికా ఒత్తిడి- ట్రేడ్ డీల్ వల్ల మన రైతులే బలి

భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని బెదిరించడానికి ఎప్‌స్టీన్ ఫైళ్లను అమెరికా అధ్యక్షుడు ఉపయోగించారని ఆరోపించారు. ఈ ఒప్పంద వల్ల భారత రైతులు బలి అవుతున్నారని ఆరోపించారు. గురువారం కేరళ కన్నూర్ జిల్లాలోని పెరవూరులో రైతుల మహాసభను నిర్వహించారు. ఈ సభలో మాట్లాడుతూ కేంద్రంపై ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

**'రైతులే దేశానికి పునాది'**

'రైతులే దేశానికి పునాది. ఈ సాధారణ వాస్తవాన్ని కేంద్రం అర్థం చేసుకోవడం లేదు. ఐటీ వంటి ఇతర రంగాలపై సుదీర్ఘ ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ పునాది బలోపేతం చేయకుండా ఏం నిర్మించలేం. పునాదిని గౌరవించకపోతే ఏదీ నిలబడదు. పునాది వేసే వ్యక్తికి గౌరవం, రక్షణ ఉండాలి. మనం రోజూ ఆహారం తింటాం కానీ అది మన ముందుకు తీసుకొచ్చే రైతును గుర్తు చేసుకోము. ఇక అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ఆ పునాది తవ్వినట్టే ఉంది. తక్కువ స్థాయిలో యాంత్రీకరణ కలిగిన చిన్న స్థాయి రైతులు మనవాళ్లు. అమెరికా రైతులకు విస్తారమైన భూములు, అధిక యాంత్రీకరణ ఉంది. ఇలాంటి పరిస్థితిలో అమెరికా కంపెనీలకు భారత మార్కెట్లను తెరవడం నేరపూరిత చర్య అవుతుంది' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

**గతంలో ఏ ప్రధాని అలా చేయలేదు : రాహుల్**

గతంలో ప్రధానమంత్రులు ఎవరూ కూడా అమెరికా రైతులకు భారత్‌లో సోయాబీన్స్, కూరగాయలు, పండ్లు వంటి ఉత్పత్తులను అమ్మడానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది భారత వ్యవసాయ పునాది నాశనం చేస్తుందని ఆరోపించారు. హరిత, శ్వేత విప్లవాలు రైతుల కోసం జరిగాయని తెలిపారు. వ్యవసాయంపై భిన్నాభిప్రాయాల కారణంగా భారత్-అమెరికా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అమెరికా కంపెనీలకు తెరవాలని భారత ప్రభుత్వం మొదట ఒప్పుకోలేదని,చర్చలు కూడా ముందుకు సాగలేదని అన్నారు. ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు ప్రధానిపై ఒత్తిడి తెచ్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

**'ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ ప్రస్తావన వల్లే'**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని చిక్కుల్లో పడేసిన రెండు అంశాలను లేవనెత్తాలని ప్రయత్నించడం వల్లే రాష్ట్రపతి ప్రసంగం తర్వాత పార్లమెంట్‌లో మాట్లాడటానికి తనను అనుమతించలేదని రాహుల్ గాంధీ తెలిపారు. '3.5 మిలియన్ ఎప్‌స్టీన్ ఫైల్స్ ఇంకా బయటకు ఇంకా రాలేదు. అవి అమెరికా ప్రభుత్వ వద్ద రహస్యంగా ఉన్నాయని, అందులో భారత ప్రధానిపై సమాచారం ఉందని ఆరోపణలు ఉన్నాయి. రెండో అంశం అమెరికాలో అదానీ కేసు. అమెరికాలో అదానీ గ్రూప్‌పై కేసు నమోదైందని, అది ప్రధానితో సంబంధముంది. అదానీ సాధారణ కంపెనీ కాదు. ఇది బీజేపీ, ప్రధానమంత్రి ఆర్థిక మౌలిక సదుపాయాలు. అందుకే బీజేపీ ఆర్థిక వ్యవస్థను రక్షించుకునేందుకు ప్రధానమంత్రి భారత రైతులను బలి చేస్తున్నారు. భారత్, కేరళ రైతులను బలి ఇవ్వడాన్ని కాంగ్రెస్ అనుమతించదు'అని రాహుల్ గాంధీ అన్నారు.

**కేరళపై ప్రత్యేక దృష్టి**

కేరళలో ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా మేనిఫెస్టో సిద్ధం చేస్తున్నామని రాహుల్ తెలిపారు. భవిష్యత్తులో ఏర్పడే యూడీఎఫ్ ప్రభుత్వం రైతులు, కార్మికులే తమ పునాదిగా గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు సేవాదాతగా ఉండాలని అన్నారు. కనీస మద్దతు ధరలు, కోల్డ్ చెయిన్, నిల్వ సదుపాయాలు కల్పించాలని చెప్పారు. కష్టకాలంలో రక్షణ అవసరమని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో మనుషులుఉవన్యప్రాణుల ఘర్షణ సమస్యను ప్రత్యక్షంగా చూసినట్లు తెలిపారు. దాన్ని సంక్లిష్ట సమస్యగా పేర్కొంటూ, పరిష్కారం సాధ్యమేనని చెప్పారు.

# బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం: కేటీఆర్

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ భూ బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్లు 4000 మంది పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చివేయడం ఇందిరమ్మ రాజ్యమా? అని నిలదీశారు. బాధితులకు అండగా ఉంటామని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తనదని ఆయన భరోసా ఇచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావులే ఈ అక్రమాలకు సూత్రధారులని కేటీఆర్ ఆరోపించారు. సుమారు 60 ఎకరాల విలువైన భూదాన్ భూములపై మంత్రుల కన్ను పడిందని, వారి అక్రమ సంపాదన కోసమే పేదలను రోడ్డున పడేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులు నేరుగా ఇక్కడికి వచ్చి బాధితులకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏ తప్పు జరగనప్పుడు ఆర్డీవోను ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించిన ఆయన, ఒక అధికారిని బలిపశువు చేసి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు. పేదల ఉసురు తగిలి తీరుతుందని, అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మంత్రుల వైఖరిని అసెంబ్లీలోనూ, కౌన్సిల్‌లోనూ ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. పట్టాలు సక్రమంగా ఉన్నా, కేవలం కాంగ్రెస్ నేతల వంకర బుద్ధితోనే ఈ దాడులు జరిగాయని ధ్వజమెత్తారు. "ఒకప్పుడు దేశంలో ఒరిజినల్ గాంధీలు ఉండేవారు, ఇప్పుడు డూప్లికేట్ గాంధీలు తయారయ్యారు" అంటూ ఎద్దేవా చేశారు. పేదల ఇళ్లు కూల్చిన పాపం మంత్రులను విడిచిపెట్టదని అన్నారు.

# విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.. టికెట్ రద్దుపై డీజీసీఏ కొత్త రూల్స్

విమాన ప్రయాణికులకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) శుభవార్త చెప్పింది. టికెట్ రద్దు, రిఫండ్‌లకు సంబంధించి సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్ (సీఏఆర్)ను సవరిస్తూ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. దీని ప్రకారం, ప్రయాణికులు టికెట్ బుక్ చేసిన 48 గంటల లోపు ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండానే టికెట్‌ను రద్దు చేసుకోవచ్చు లేదా మార్పులు చేసుకోవచ్చు. ఈ కొత్త నిబంధనలు మార్చి 26 నుంచి అమల్లోకి రానున్నాయి.

అయితే, ఈ 'లుక్-ఇన్' పీరియడ్ సదుపాయానికి కొన్ని షరతులు వర్తిస్తాయి. దేశీయ విమాన ప్రయాణానికి కనీసం 7 రోజుల ముందు, అంతర్జాతీయ ప్రయాణానికి 15 రోజుల ముందు బుక్ చేసుకున్న టికెట్లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది. కేవలం ఎయిర్‌లైన్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా నేరుగా టికెట్లు బుక్ చేసుకున్న వారికే ఈ ప్రయోజనం అందుబాటులో ఉంటుంది. ఒకవేళ వేరే విమానానికి టికెట్ మార్చుకుంటే, ఛార్జీల వ్యత్యాసాన్ని ప్రయాణికులు చెల్లించాల్సి ఉంటుంది. 48 గంటలు దాటిన తర్వాత సాధారణ రద్దు ఛార్జీలు వర్తిస్తాయని డీజీసీఏ స్పష్టం చేసింది. టికెట్లపై పేరు తప్పుగా పడితే, బుక్ చేసిన 24 గంటల్లోపు తెలియజేస్తే ఎలాంటి రుసుము లేకుండా సరిచేసుకోవచ్చని తెలిపింది. ఇక రిఫండ్ల విషయంలోనూ డీజీసీఏ స్పష్టత ఇచ్చింది. ట్రావెల్ ఏజెంట్ల ద్వారా బుక్ చేసుకున్న టికెట్ల రిఫండ్ బాధ్యత కూడా విమానయాన సంస్థలదేనని, 14 రోజుల్లోగా ఆ మొత్తాన్ని వాపసు ఇవ్వాలని ఆదేశించింది. క్రెడిట్ కార్డ్ చెల్లింపుల రిఫండ్‌ను 7 రోజుల్లో, ఆఫీసులో నగదు చెల్లింపులను తక్షణమే పూర్తి చేయాలని పేర్కొంది. బేస్ ఫేర్ నాన్-రిఫండబుల్ అయినప్పటికీ, పన్నులు, ఇతర ఛార్జీలను తప్పనిసరిగా వాపసు ఇవ్వాలని స్పష్టం చేసింది.

# బిల్ గేట్స్ వ్యవహారంపై మస్క్ సంచలన వ్యాఖ్యలు

టెక్ దిగ్గజాలు ఎలాన్ మస్క్ మరియు బిల్ గేట్స్ మధ్య విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గతంలో వివాదాస్పద వ్యక్తి జెఫ్రీ ఎప్ స్టీన్ తో సంబంధాలు కలిగి ఉన్నారనే వార్తలు, అలాగే ఇద్దరు రష్యన్ మహిళలతో ఆయనకున్న అఫైర్లపై తాజాగా న్యూయార్క్ టైమ్స్ ఒక నివేదికను వెలువరించింది. ఈ నేపథ్యంలో ఎక్స్ (ట్విట్టర్) యూజర్ ఒకరు పెట్టిన పోస్ట్‌కు "ఖుతీమ్రు ఐం తీమ్రుశ్రీ" (కర్మ అనేది నిజం) అంటూ మస్క్ కామెంట్ పెట్టారు.

**టెస్లాపై బిల్ గేట్స్ షార్ట్ సెల్లింగ్..**

బిల్ గేట్స్ గతంలో టెస్లా కంపెనీ షేర్ల విలువ పడిపోతుందంటూ సుమారు 500 మిలియన్ డాలర్ల (సుమారు రూ.4,150 కోట్లు) 'షార్ట్ పొజిషన్' తీసుకున్నారు. దీనిని ఉటంకిస్తూ ఒక యూజర్.. "టెస్లా షార్ట్ సెల్లర్లకు నైతిక విలువలు ఉండవని ఇప్పుడే అర్థమైంది" అని పోస్ట్ చేశారు. దీనికి మస్క్ 'కర్మ' గురించి ప్రస్తావిస్తూ గేట్స్ వ్యక్తిగత వివాదాలను ఎద్దేవా చేశారు.

**అసలు గొడవ ఎక్కడ మొదలైందంటే..**

వీరిద్దరి మధ్య ఘర్షణకు ప్రధాన కారణం టెస్లా స్టాక్ మార్కెట్ బెట్టింగ్. దీనిపై గతంలో ఒక ఇంటర్వ్యూలో గేట్స్ మాట్లాడుతూ.. తాను షార్ట్ పొజిషన్ తీసుకున్న విషయంపై మస్క్ తనకు నేరుగా మెసేజ్ చేసి నిలదీశారని ఒప్పుకున్నారు.

అదేసమయంలో ఏదైనా స్వచ్ఛంద కార్యక్రమం కలిసి చేద్దామా అని గేట్స్ అడగ్గా.. మస్క్ నిర్మొహమాటంగా తిరస్కరించారు. "పర్యావరణాన్ని కాపాడే టెస్లా కంపెనీ పతనం కావాలని కోరుకుంటూ, మళ్లీ పర్యావరణం కోసం కలిసి పని చేద్దామనడం హాస్యాస్పదం.. మీ మాటలను నేను సీరియస్‌గా తీసుకోలేను" అని మస్క్ బదులిచ్చారు.

**గేట్స్ దివాళా తీయడం ఖాయం..**

గత ఎనిమిదేళ్లుగా గేట్స్ టెస్లాపై ఈ 'క్రేజీ' షార్ట్ పొజిషన్‌ను కొనసాగిస్తున్నారని మస్క్ మండిపడ్డారు. "ఒకవేళ టెస్లా ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ఎదిగితే, ఆ షార్ట్ పొజిషన్ వల్ల బిల్ గేట్స్ వంటి కుబేరుడు కూడా దివాళా తీయడం ఖాయం" అని మస్క్ హెచ్చరించారు.

# పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ.. వేల కోట్లతో పార్కులా?: రేవంత్ సర్కార్‌పై ఈటల ధ్వజం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ ప్రభుత్వం బడుగు జీవుల ఉసురు పోసుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని, మధుపార్క్ వంటి అపార్ట్‌మెంట్లలో నివసించే వారి ఆవేదన ప్రభుత్వానికి వినిపించడం లేదా అని నిలదీశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వకపోగా, ఉన్న నీడను లాక్కోవడం దారుణమని ధ్వజమెత్తారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు నిధులు లేవని చెబుతున్న సర్కారు... వేల కోట్లు వెచ్చించి గాంధీ పార్కు నిర్మించాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. "బడా బాబులు వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చూస్తూ ఊరుకుంటున్న పాలకులు, సామాన్యుడిపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ వద్ద 120 ఎకరాల భూమి అన్యాక్రాంతమైనా పట్టించుకునే నాథుడే లేడు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ గాంధీ పార్కు కట్టాలనుకుంటే, కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన భూముల్లో నిర్మించుకోవాలి కానీ, పేదల ఇళ్లను పడగొట్టి కాదని అన్నారు.

తెలంగాణలో జరుగుతున్న ఈ పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని, ఇక్కడి 'దుర్మార్గాలను' తక్షణమే అరికట్టాలని ఈటల డిమాండ్ చేశారు. పేదల పొట్టకొట్టి చేస్తున్న ఈ అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ఇదే తీరు కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణమే ప్రత్యామ్నాయం చూపాలని, లేనిపక్షంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# వైభవంగా దివ్యవిమాన రథోత్సవం



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 26: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి కల్యాణ లక్ష్మీనరసింహస్వామి వారు దివ్య విమానరథంలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల పుష్పాలు, మామిడి, అరటి తోరణాలతో స్వామివారి దివ్య విమాన రథాన్ని శోభాయమానంగా అలంకరించి, విష్వక్సేనుడికి తొలి పూజలతో రథోత్సవాన్ని ఆరంభించారు. పట్టువస్త్రాలు, బంగారు, వెండి, ముత్యాల ఆభరణాలతో కల్యాణ దంపతులైన లక్ష్మీనారసింహస్వామిలను దివ్య మనోహరంగా అలంకరించి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ దివ్య విమాన రథంపై ఊరేగించారు. తిరుకల్యాణ వేడుకలతో లక్ష్మీనాథుడైన స్వామివారు విష్ణుమూర్తి అలంకారంలో తన ఇష్టవాహనమైన గరుత్మంతుడిపై దేవేరి శ్రీమహాలక్ష్మీ అమ్మవారి సమేతంగా ఆలయ తిరువీధుల్లో ఊరేగారు. ఈ వేడుకలో ఆలయ అనువంశికధర్మకర్త బీ నరసింహమూర్తి, ఈవో భవానీశంకర్, డీఈవో దోర్బల భాస్కర్‌శర్మ, ప్రధానార్చకులు కాండూరి వేంకటాచార్యులు, బీ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం

తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్ఉ1, 2 అధికారుల వెలిడిక్టరీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో 271 మంది గ్రూప్ఉ1, 171 మంది గ్రూప్ఉ2 అధికారులు, 51 మంది మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు.

**న్యాయస్థానాల్లో లిటిగేషన్ పెట్టారు :** బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించామని, అన్ని జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులనే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోందని, వారి ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని చెప్పారు. ఉద్యోగులే తమ కళ్లు, తమ ప్రతినిధులని కొనియాడారు. తాము ఎన్ని పాలసీలు చేసినా దానిని అమలులో ఉద్యోగులే చాలా ముఖ్యమన్నారు.

**ఇదొక ఎమోషన్ :** మెకానికల్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కలవటానికి రాలేదన్న సీఎం ఇదొక భావోద్వేగమని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేసి గ్రూప్-1 అధికారులు ఐఏఎస్‌లుగా ఎంపిక కావాలని చెప్పారు. ఇందులో నుంచి కొద్దిమందే ఐఎఎస్ ఐపీఎస్‌లుగా అవుతారని మీపై ఉన్న బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులను ఉద్దేశించి మన మూలాలు, నేపథ్యం గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

**మరో ఆరు నెలల్లో హైదరాబాద్‌కు హార్వర్డ్ :** ముందుగా నిరుద్యోగుల నుంచి ఉద్యోగులుగా మారిన వారందరూ ఇప్పుడు తల్లిదండ్రులను మంచిగా చూసుకోకపోతే విఫలంగానే భావిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులను చూసుకోకపోతే వారి జీతాల నుంచి 10 నుంచి 15 శాతం కోత విధించే పాలసీ రాబోయే అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. ఈ మధ్య తాను కూడా హార్వర్డ్ యూనివర్సిటీలో స్టూడెంట్‌గా వెళ్లానన్న సీఎం ఎంసీహెచ్ఆర్డీ హార్వర్డ్ మధ్య ఎంవోయూ చేస్తానని ప్రకటించారు. మరో ఆరు నెలల్లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎంసీహెచ్ఆర్డీకీ రాబోతుందన్నారు. హార్వర్డ్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

# కేటీఆర్, హరీశ్‌రావువి అన్నీ అబద్ధాలే: కాళేశ్వరం వైఫల్యాలపై మంత్రి పొంగులేటి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరుతో అవకతవకలు జరిగాయంటూ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు. లక్ష కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. ప్రాజెక్టులపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవ దూరమని, ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి లక్ష్యమని ఆయన ఆక్షేపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రూ. 1.08 లక్షల కోట్ల అంచనాతో నిర్మించి, కేవలం 110 టీఎంసీల నీటిని మాత్రమే అందుబాటులోకి తీసుకురావడం గత పాలకుల అసమర్థతకు నిదర్శనమని పొంగులేటి మండిపడ్డారు. ఎన్నికలకు ముందే బ్యారేజీలు కుంగిపోయాయని అన్నారు. ఆ తప్పిదాల నుంచి తప్పుకోవడానికే ఇప్పుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే బీఆర్ఎస్, బీజేపీల మధ్య 'ఫెవికాల్ బంధం' ఉందన్న విషయం బహిరంగ రహస్యమేనని, అందుకే వారు ఒకరికొకరు సహకరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సలహాలు ఇవ్వాల్సింది పోయి, కేవలం రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం దురదృష్టకరమని పొంగులేటి అన్నారు. తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పోరాడుతుందని, గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది రైతులకు మేలు చేకూర్చడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన వెల్లడించారు.

# సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశం..

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తమ ఆదాయాన్ని కంటెంట్ సృష్టించేవారితో న్యాయబద్ధంగా పంచుకోవాలని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. జర్నలిస్టులు, సంప్రదాయ మీడియా సంస్థలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, విద్యావేత్తలు, పరిశోధకులు ఇలా ఎవరైనా సరే, కంటెంట్ సృష్టిస్తే వారికి ఆదాయంలో సరైన వాటా దక్కాల్సిందేనని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్లాట్‌ఫామ్‌లు ఇతరులు అప్‌లోడ్ చేసే కంటెంట్ ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతున్నాయని, అందుకే కంటెంట్ సృష్టికర్తలకు కూడా వారి సరైన వాటా దక్కాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లోని కంటెంట్ క్రియేటర్ల నుంచి మొదలుకొని, తమ పరిశోధనలను పంచుకునే ప్రొఫెసర్ల వరకు అందరికీ ఈ న్యాయం జరగాలన్నారు. ఆదాయ పంపిణీలో న్యాయబద్ధతను తీసుకురావడం ద్వారా దేశంలో డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల జవాబుదారీతనం, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తున్న తరుణంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఇదిలా ఉంటే.. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (వీవఠ్) గతేడాది ఐటీ రూల్స్-2021కి కీలక సవరణలు ప్రతిపాదించింది. పెరిగిపోతున్న డీప్‌ఫేక్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించిన తప్పుడు సమాచారాన్ని అరికట్టడమే ఈ సవరణల లక్ష్యం. ఈ ముసాయిదా నిబంధనల ప్రకారం ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్ వంటి పెద్ద సోషల్ మీడియా సంస్థలు (50 లక్షలకు పైగా వినియోగదారులు ఉన్నవి) ఏఐ ఆధారిత కంటెంట్‌ను స్పష్టంగా లేబుల్ చేయాలి. వీడియోలు లేదా చిత్రాలైతే కనీసం 10 శాతం డిస్‌ప్లేను, ఆడియో అయితే మొదటి 10 శాతం వ్యవధిని ఈ లేబుల్ కవర్ చేయాలి. ఈ కంటెంట్‌కు శాశ్వత మెటాడేటా లేదా ఐడెంటిఫైయర్ జోడించాలని, దానిని మార్చడానికి లేదా తొలగించడానికి వీల్లేదని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ ఏదైనా ప్లాట్‌ఫామ్ ఉద్దేశపూర్వకంగా లేబుల్ లేని ఏఐ కంటెంట్‌ను అనుమతిస్తే, అది ఐటీ చట్టం ప్రకారం 'తగిన శ్రద్ధ' (ఎబవ ఎఅశ్రీఅస్త్రవఅఎవ) పాటించడంలో విఫలమైనట్లు పరిగణించబడుతుంది.

# ఆ ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం లేదు: సీఎం చంద్రబాబు

పోలవరం-నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, దీనిపై పొరుగు రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి వరద జలాలను మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా తరలిస్తామని ఆయన శాసనసభలో వివరించారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు తాము ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు. ఈ అనుసంధాన ప్రాజెక్టు వల్ల రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గురువారం నాడు శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**మే 15కే నారుమళ్లకు నీళ్లు..**

రాష్ట్రంలో నీటి భద్రతకు కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళుతోందని చంద్రబాబు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమలు, పెట్టుబడులకు నీరే కీలకమని అన్నారు. రాష్ట్రంలోని జలాశయాల్లో ప్రస్తుతం 793 టీఎంసీల నీరు నిల్వ ఉందని, అందుకే ఈసారి పంటల సీజన్‌ను ముందుకు జరిపి, వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళిక రచించామని ప్రకటించారు. ఈ విషయంపై రైతులను చైతన్యవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తన లక్ష్యమని, దీనికోసం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై త్వరలోనే ఒక బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడించారు.

**ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే**

రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనివేనని చంద్రబాబు స్పష్టం చేశారు. 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు వచ్చాయని, తాము పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలు రాయలసీమకు తరలించామని వివరించారు. అందుకే ఆ ప్రాంతం నేడు రతనాల సీమగా మారుతోందన్నారు.

**వెలిగొండపై గత పాలకుల క్రెడిట్ చోరీ**

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఆ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.2500 కోట్లు అవసరమని, ఇప్పటికే ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు రూ.456 కోట్లతో శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా కుప్పం కాలువలో ట్యాంకర్లతో నీళ్లు పోసి ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి డయాఫ్రాం వాల్‌ను గోదావరిలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాజెక్టును మళ్లీ పరుగులు పెట్టించి పుష్కరాల కంటే ముందే పూర్తి చేస్తామన్నారు.

**ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు..** ప్రస్తుతం రాష్ట్రంలోని జలాశయాలు 793 టీఎంసీల నీటితో కళకళలాడుతున్నాయని సీఎం తెలిపారు. జల సంరక్షణ చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు సగటున 6 మీటర్లు పెరిగాయని, దీనివల్ల రూ.91 కోట్ల విద్యుత్ ఆదా అయిందని వివరించారు. తాను చేయని తప్పుకు 53 రోజులు జైల్లో పెట్టారని, అయినా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరివ్వాలన్న సంకల్పంతో పనిచేస్తున్నానని అన్నారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాల్లో జడ్పిహెచ్ఎస్ కానుకుంట విద్యార్థులు విజయాలను సాధించారు...

**పటాన్చెరువు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. క్రీడల్లో రాణించే విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు..**



**సమస్త ప్రక్షాళనం – గుమ్మడిదల** సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాల్లో జడ్పిహెచ్ఎస్ కానుకుంట విద్యార్థులు విజయాలను సాధించారని క్రీడల్లో రాణించే విద్యార్థులకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు
హైదరాబాద్లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 19 నుండి 22 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025 రెండవ ఎడిషన్ క్రీడోత్సవాలలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కానుకుంట విద్యార్డులు సబ్ జూనియర్ 42 కిలోల బాలుర విభాగంలో రంజిత్ కు స్వర్ణ పతకం, 39 కిలోల విభాగం లో జిష్ణు కాంస్య పతకం, 42 కిలోల బాలికల విభాగంలో స్మితిక కాంస్య పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు నీరజ తెలిపారు . ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు విజేత కుమారి ని, విద్యార్థులని అభినందించారు ఈ సందర్భంగా పఠాన్ చెర్వు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో కలిసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# తమిళ గాంధీ నల్లకన్ను మరణం తీరనిలోటు



**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26, సమస్త ప్రక్షాళనం ప్రతినిధి :–**తమిళ గాంధీ నల్ల కన్ను మృతి తమిళ ప్రజలకే కాదు దేశంలోని అట్టడుగు వర్గాల వారికి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు.కుదుబుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ సీపీఐ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి కె.స్వామి ఆధ్వర్యంలో నల్ల కన్ను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్
మాట్లాడుతూ... 1925 డిసెంబర్ 26న తమిళనాడులో నిరుపేద కుటుంబంలో జన్మించిన నల్ల కన్ను అనేక అవమానాలకు గురై తన 17వ ఎటలో సిపిఐ సభ్యత్వాన్ని పొంది స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. సుమారు 7 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి విడుదలై ప్రజల కోసమే నిత్యం పోరాటం చేసిన గొప్ప వ్యక్తన్నారు. తమిళనాడులో ప్రజలు ఆయనను తమిళ గాంధీ గా పిలుచుకుంటారన్నారు. 101 సంవత్సరాలు జీవించిన నల్ల కన్ను మృతి తమిళనాటనే కాకుండా దేశానికే తీరని లోటన్నారు. అంతేకాకుండా ముఖ్యనంగా కరుణానిధి నల్ల కన్నును తన కన్నుగా అభివర్ణించారని, అదేవిధంగా స్టాలిన్ ముఖ్యమంత్రి అయ్యాక
నల్లకన్ను ఆశీర్వాదం తీసుకున్నారని గుర్తుచేశారు. అనారోగ్య కారణాలతో చనిపోవడం తమిళ ప్రజలకు, ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆయన జీవితం ప్రజా సేవకే అంకితమై... మరణించాక ఆయన మృతదేహాన్ని వైద్య విద్యార్థుల శిక్షణ కోసం గవర్నమెంట్ మెడికల్ హాస్పిటల్ కి రాసిచ్చినగొప్పవ్యక్తి కి జోహార్లంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కే.స్వామి,సహాయ కార్యదర్శులు వి.హరినాథ్ రావు, డి.రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సమైక్య అధ్యక్షులు సంతోష్, సిపిఐ మండల నాయకులు నరసింహ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, భీమేష్, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.


# మోమిన్‌పేట పెట్రోల్ పంపులో కనీస సౌకర్యాల లేమి - వాహనదారుల ఆవేదన.



**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26, సమస్త ప్రక్షాళనం ప్రతినిధి :–**తమిళ గాంధీ నల్ల కన్ను మృతి తమిళ ప్రజలకే కాదు దేశంలోని అట్టడుగు వర్గాల వారికి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు.కుదుబుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ సీపీఐ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి కె.స్వామి ఆధ్వర్యంలో నల్ల కన్ను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్
మాట్లాడుతూ... 1925 డిసెంబర్ 26న తమిళనాడులో నిరుపేద కుటుంబంలో జన్మించిన నల్ల కన్ను అనేక అవమానాలకు గురై తన 17వ ఎటలో సిపిఐ సభ్యత్వాన్ని పొంది స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. సుమారు 7 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి విడుదలై ప్రజల కోసమే నిత్యం పోరాటం చేసిన గొప్ప వ్యక్తన్నారు. తమిళనాడులో ప్రజలు ఆయనను తమిళ గాంధీ గా పిలుచుకుంటారన్నారు. 101 సంవత్సరాలు జీవించిన నల్ల కన్ను మృతి తమిళనాటనే కాకుండా దేశానికే తీరని లోటన్నారు. అంతేకాకుండా ముఖ్యనంగా కరుణానిధి నల్ల కన్నును తన కన్నుగా అభివర్ణించారని, అదేవిధంగా స్టాలిన్ ముఖ్యమంత్రి అయ్యాక
నల్లకన్ను ఆశీర్వాదం తీసుకున్నారని గుర్తుచేశారు. అనారోగ్య కారణాలతో చనిపోవడం తమిళ ప్రజలకు, ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆయన జీవితం ప్రజా సేవకే అంకితమై... మరణించాక ఆయన మృతదేహాన్ని వైద్య విద్యార్థుల శిక్షణ కోసం గవర్నమెంట్ మెడికల్ హాస్పిటల్ కి రాసిచ్చినగొప్పవ్యక్తి కి జోహార్లంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కే.స్వామి,సహాయ కార్యదర్శులు వి.హరినాథ్ రావు, డి.రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సమైక్య అధ్యక్షులు సంతోష్, సిపిఐ మండల నాయకులు నరసింహ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, భీమేష్, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# సిద్దులూరు గ్రామంలో సర్పంచ్ మాల శ్రీనివాస్ అరాచకం.




**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా.** వికారాబాద్ :తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అవగాహన సదస్ కార్యక్రమంలో సిద్దు లూరు గ్రామంలో సర్పంచ్ మాల శ్రీనివాస్ ఇష్టం సారంగా చార్జింగ్ పంపులూ ఇవ్వడం జరిగింది అందులో మొత్తంగా చూస్తే మాల శ్రీనివాస్ మరియు వారి కుటుంబం అలాగే వార్డు సభ్యులు మరియు వాళ్ళ అనుచరులు ఆయన గెలుపులో కీలక పాత్ర పోషించిన వాళ్లకు మాత్రమే గురువారం చార్జింగ్ పంపులు ఇవ్వడం జరిగింది ఆ లిస్ట్ కూడా కింద ఇవ్వడం జరుగుతుంది గ్రామ ప్రజలు చాలా గమనించగలరు భూమిని నమ్ముకున్న రైతులు అష్ట కష్టాలు పడుతున్న కూలి పనులు చేసుకుంటున్నారు రైతులు నిజాయితీగా పనిచేసే రైతులు ఇలాంటి అవకాశాలు వాళ్లకు అందకపోవడం చాలా బాధాకరం అలా అని సర్పంచ్ గారికి ఫోన్ చేయడం జరిగింది సర్పంచ్ ఏమంటున్నారు అంటే నా ఇష్టం వచ్చిన వాళ్ళకి చెబుతా నువ్వు ఏమైనా చేసుకుంటే చేసుకో అని ఘాటు వ్యాఖ్యలు రైతులను బెదిరించడం జరుగుతుంది కాబట్టి సర్పంచ్ గారి తీరు మార్చుకోవాలని గ్రామంలోని ఉన్న రైతులు అందరిని ఒకే మార్గంలో చూడగలరని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు
అయితే మాల శ్రీనివాస్ గారు ఇప్పటివరకు అరాచకాలు చేయడమే జరుగుతుంది మొన్నటికి మొన్న మన గ్రామానికి తెలుగు శ్రీనివాస్ ఎడ్ల కొటాని ఉంచడం జరిగింది అది పోలీసుల బందోబస్తుతో కాబట్టి ఇలాంటి పనులు డబ్బు ఉన్నది అనే అహంకారంతో ఇలాంటి చర్యలు చేయడం జరుగుతుంది కాబట్టి ఇలాంటి పనులు మానుకోగలరని రైతులు కోరుచున్నారు
గ్రామ సెక్రెటరీ గారికి ఫోన్ చేసి అడుగుతే ఎలాంటి ఇన్ఫర్మేషన్ మాకు లేదని చెప్పారు మాల శ్రీనివాస్ కొచ్చే అడుగుతే ఘాటు ఆకలి చేయడమే కాకుండా రైతులను బెదిరించడం జరుగుతుంది ఈ బెదిరించడం వలన రైతులు ఏమైనా చేసుకుంటే ఆ కుటుంబం బాధపడుతుంది కాబట్టి సర్పంచ్ మీరు సహనంతో ఉండాలని రైతులు కోరుతున్నారు
సర్పంచ్ డబ్బు మైకంతో ఇష్టం సారంగా ఎవ్వరికి చెప్పకుండా ఈ కార్యక్రమాలు జరుగుతాయని కూడా గ్రామంలోని ప్రజలే కాకుండా గ్రామ సెక్రెటరీ గారి కూడా తెలియకుండా వ్యవహరించడం జరుగుతుంది కాబట్టి ఇలాంటి కార్యక్రమాలు వెంటనే కలెక్టర్ రైతులు కంప్లీట్ చేయడం జరుగుతుంది కాబట్టి సిద్దలూరు గ్రామ ప్రజలు దీనికి సహకరించగలరని కోరారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేయండి..!

**తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.**

**బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా దీపా నర్సింలు**



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 26/తాండూర్.**బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.గురువారం తన నివాసంలో రోహిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా మాజీ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలును నియమించి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఫ్లోర్ లీడగా మున్సిపల్‌లో అధికార పార్టీ అవినీతికి పాల్పడితే ఎత్తి చూపాలని అన్నారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే దానిపై పోరాటం చేయాలని సూచించారు. ఫ్లోర్ లీడగా సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడాలని అన్నారు.

# 109 సర్వే నంబర్ భూములల్లో నుండి వెనకాల ఉన్న రైతులకు రహదారులను వదిలిపెట్టాలి...



**సమస్త ప్రక్షలనం – గుమ్మడిదల** 109 సర్వే నంబర్ భూములల్లో నుండి వెనకాల ఉన్నటువంటి రైతులకు రహదారులను వదిలి పెట్టాలని గుమ్మడిదల తహసిల్దార్ ఏం పరమేశం కార్యాలయంలో సంబంధిత పారిశ్రామికవేతలతో కలిసి మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు వివిధ ప్రజాప్రతినిధులు రైతులు గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గుమ్మడిదల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించి మా ప్రభుత్వ భూములను తక్కువ ధరలకే రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చామని అయినప్పటికీ ప్రభుత్వ భూమికి ఆనుకొని ఉన్నటువంటి పట్టా భూములకు అందులో నుండే రహదారులను వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు పురాతనం నుండి ఉన్నటువంటి రహదారులను పునరుద్ధరించుకుంటూ అట్లాగే వెనకాల ఉన్నటువంటి పంట పొలాలకు కూడా రహదారిని ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరారు సంబంధిత పారిశ్రామికవేత దానికి సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా పక్కనే ఉన్న పట్టా భూముల పంట పొలాలకు రహదారులను కొనసాగిస్తామని దానికి సంబంధిత తహసిల్దార్ ప్రణాళికను సిద్ధం చేసి ఇవ్వాలని కోరినప్పటికీ త్వరలోనే రహదారుల ప్లానింగ్ ఇస్తామని చెప్పారు ఏదేమైనాప్పటికీ పారిశ్రామిక ప్రాంత వాసులు రైతు కుటుంబాల నుండి వచ్చిన వారేనని వారికి రైతుల బాధలు ఇబ్బందులు తెలుసుకుంటారని ఆశిస్తూ ఏర్పాటు చేస్తున్నటువంటి రహదారులను పక్కనే ఉన్న పంట పొలాల వరకు ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరారు.

# నేరుగా రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అధికారుల ప్రజా బాట..



**సమస్త ప్రక్షాళనం – గుమ్మడిదల** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో పటాన్చెరువు డివిజన్ విద్యుత్ ఇంజనీరింగ్ అధికారి భాస్కర్ రావు గురువారం 8.00 గంటలకు రైతులు వినియోగదారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు నేరుగా రైతుల పొలాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు బొంతపల్లి,గుమ్మడిదల సబ్ స్టేషన్ల లో విద్యుత్ అధికలోడు ను వేసవి కాలన్నీ దృష్టిలో పెట్టుకొని నాలుగు కోట్ల రూపాయల తో రెండు 8 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయడం జరిగింది రైతులకు సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని సిబ్బందికి సూచించారు రైతులను దృష్టిలో ఉంచుకొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో కనుకుంట పరిధిలో 15 లక్షల రూపాయలతో విద్యుత్ సమస్యలు పరిష్కరించమన్నారు దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే తప్పకుండా ఉన్నతాధికారులకు సమస్యలు తెలియజేస్తే సమస్య పరిష్కారం కోసం విద్యుత్ సిబ్బంది ఎప్పుడు ముందుంటారని తెలియజేశారు కార్యక్రమంలో ఏడిఈ దుర్గాప్రసాద్, ఏఈ రవీందర్ వారితోపాటు గ్రామస్తులు విద్యుత్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు

# ఇటువంటి పోటీలు మెదక్ జిల్లాలో నిర్వహించడం అభినందనీయం





















### మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు బి విఆర్ఐటిలో మెకానికల్ బాజా సే ఇండియా 2026లో స్టాటిక్, డైనమిక్ ఈవెంట్ల పరీక్షలు

**సమస్త ప్రక్షాళనం/నర్సాపూర్:** భాజా సే ఇండియా బగ్గిల పోటీలు మెదక్ జిల్లా బి వి ఆర్ ఐ టి లో నిర్వహించడం ఎంతో అభినందనీయమని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి లో నిర్వహిస్తున్న భాజాసే ఇండియా బగ్గిల పోటీలను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు. అదనపు ఎస్పీ మహేందర్ తో కలిసి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు దిశా నిర్దేశం ఉద్యోగ కల్పన వంటి ఖర్చుతో కూడిన పోటీలు నిర్వహిస్తున్న బి వి ఆర్ ఐ టి కళాశాల యాజమాన్యాన్ని ఆయన భినందించారు. అనంతరం భాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ వారితో వివరాలు, నిర్వహణ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు అంతకుముందు నిర్వాకులు మెకానికల్ బాజా సే ఇండియా 2026 ఈవెంట్ లో బగ్గీల టెక్నికల్ విషయాలపై పరిశీలన చేశారు. ఈ సందర్భంగామెకానికల్ బాజా సే ఇండియా 2026 కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్ మాట్లాడుతూ గురువారం బాజా సే ఇండియా కార్యక్రమంలో పలు ఈవెంట్లు నిర్వహించ మన్నారు. బగ్గిలకు టెక్నికల్ ఇన్స్పెక్షన్,బ్రేక్ టెస్ట్,స్టాటిక్ ఈవెంట్లు డిజైన్,సిఏఈ,ద్రోణాచార్య ఈవెంట్,వాలిడేషన్ ఈవెంట్,డైనమిక్ ఈవెంట్లు,యాక్సిలరేషన్ ఈవెంట్,స్లెడ్ పుల్ వంటి ఈవెంట్లు నిర్వహించామన్నారు. ,రేసింగ్ ద్వారావిద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం సాగుతుందని అన్నారు. ఈ సీజన్‌లో నూతనంగా హోండా జీఎక్స్ 430 ఇంజిన్ నుప్రవేశపెట్టామన్నారు.మెకానికల్ బాజా సే ఇండియా 2026 థీమ్ "టార్క్ నుండి విజయం వరకు అనే ముఖ్య ఉద్దేశంతో నిర్వహించబడుతుందన్నారు ఈ పోటీలకు దిశా నిర్దేశం చేస్తూ వర్క్‌షాప్‌లలో ఇది కేవలం ట్రాక్‌పై పోటీ కాదని భవిష్యత్తు ఇంజినీర్లను, బాధ్యతాయుత నాయకులను తయారు చేసే వేదిక గా బి వి ఆర్ ఐ టి చిరస్మరణీయంగా నిలుస్తుందనితెలిపారు.ఈ పోటీలలో ఈసారి తెలంగాణ రాష్ట్రం నుంచి 10 ప్రతిభావంతమైన జట్లు పోటీలో పాల్గొంటున్నాయి. ఈ పోటీల్లోఅత్యుత్తమంగా నిలిచే జట్టుకు తెలంగాణ గౌరవము ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందజేయబడుతుందనితెలిపారు .అనంతరంజాయింట్ కన్వీనర్ డా. వి. మురళి కృష్ణ మాట్లాడుతూ ఉత్కంఠ భరితమైన టెక్నికల్ ఇన్‌స్పెక్షన్, బ్రేక్ టెస్ట్ ,యాక్సిలరేషన్. స్లెడ్ పుల్ వంటి డైనమిక్ పరీక్షల్లో 10 జట్లు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీబాల్‌రాజ్ సుబ్రమణ్యం, బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, డాక్టర్ కె .సి ఓరా, అడ్వైసర్, బాజా సే ఇండియా, శ్రీ లలితా పాత్ర, ప్రణవ్, జోయెల్ థామస్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే, కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఏజీఎం కాంతారావు మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, బాజా స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నవాబుపేట బస్టాండ్ సమస్యకు పరిష్కారం..

### రత్నమొల్ల రవీందర్ రెడ్డి చొరవతో తీరిన ప్రయాణికుల కష్టాలు



సమస్త ప్రక్షాళనం – వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, ఫిబ్రవరి 26 : వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గత కొంతకాలంగా ఏర్పడిన భారీ గుంతల కారణంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు తెరపడింది. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన ప్రముఖ సామాజికవేత్త రత్నమొల్ల రవీందర్ రెడ్డి గురువారం తన స్వంత ఖర్చుతో అవసరమైన సామగ్రిని సమకూర్చి యుద్ధప్రాతిపదికన బస్టాండ్ ఆవరణలోని గుంతలను పూడ్చివేయించారు. బస్టాండ్ ప్రాంగణంలో గుంతల మధ్యగా బస్సులు వెళ్లే సమయంలో వాహనాలు తీవ్రంగా ఊగిపోవడంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు నిత్యం చిన్నపాటి గాయాలపాలవుతూ పడుతున్న నరకయాతనను గమనించిన ఆయన తక్షణమే స్పందించి ఈ మరమ్మతులు చేపట్టారు. రవీందర్ రెడ్డి చొరవతో ప్రస్తుతం బస్టాండ్ ఆవరణలో బస్సులు సాఫీగా రాకపోకలు సాగిస్తుండటంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకుంటున్నారు. పదవి, ప్రతిష్టల కోసం కాకుండా నిస్వార్థంగా ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడం నిజమైన సేవాభావమని, రవీందర్ రెడ్డి సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో స్పందించి తమకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించిన రవీందర్ రెడ్డికి ఈ సందర్భంగా మండల ప్రజలు, ప్రయాణికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షర అభ్యాసం



**సమస్త ప్రక్షాళనం** మునిపల్లి మండలంలోని పెద్ద చల్మెడ గ్రామంలో అంగన్వాడి కేంద్రంకి మూడు సంవత్సరాలు నిండిన నూతనంగా వచ్చే పిల్లలకు అన్నప్రాస మరియు అక్షరాభ్యాసం పిల్లలకు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధాబాయి జోషి ఉప సర్పంచ్ ఖాజామైనుద్దీన్. అంగన్వాడి టీచర్ శాంతమ్మ, లక్ష్మి. ఆయమ్మ సుశీల పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వికలాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు,




సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 26/భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, గురువారం మొయినాబాద్ లోని అంజన్న గార్డెన్ లో, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది, ఈ సందర్భంగా దివ్యాంగుల సమస్యల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు, జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరిజన్ బాల్ రాజ్, మహేష్, వివిధ మండలాల నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ బదిలీ.

### - కొత్త కలెక్టర్‌గా దీపక్ తివారి నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 26/వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త కలెక్టర్‌గా దీపక్ తివారి నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఐఏఎస్ అధికారుల ప్రక్రియ చేపట్టింది. ఇందులో భాగంగా 45 మంది ఐఏఎస్ అధికారులకు స్థాన చలనం కల్పించారు. ఈ క్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను నారయణపేట్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో జిల్లా కలెక్టర్‌గా ఆసిఫబాద్ జిల్లా అనదపు కలెక్టర్‌గా ఉన్న దీపక్ తివారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### వికారాబాద్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా కడియాల వేణుగోపాల్ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బి ఆర్ ఎస్ నాయకుడు కరణం కిషోర్ అభినందనలు



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 26/వికారాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా కడియాల వేణుగోపాల్ కావడం తో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మాట్లాడుతూ, బీసీ సంఘానికి చెందిన నాయకుడికి ఇంత ముఖ్యమైన బాధ్యతలు అప్పగించడం గర్వకారణమని అన్నారు. కడియాల వేణుగోపాల్ నాయకత్వంలో మున్సిపాలిటీలో ప్రజా సమస్యలు సమర్థవంతంగా పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసే నాయకుడికి ఫ్లోర్ లీడర్ పదవి దక్కడం బీఆర్ఎస్ పార్టీ బీసీలకు ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనమని కరణం కిషోర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సేవలో ముందుండాలని ఆకాంక్షించారు.

# గీతంలో ప్రమాణ కోసం సర్వం సిద్ధం

**గీతంలో ప్రమాణ కోసం సర్వం సిద్ధం**

**- ప్రతిభ, అనుభవపూర్వక అభ్యాసంతో అబ్బురపరచనున్న వార్షిక వేడుక**





ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వార్షిక ఉత్సవం 'ప్రమాణ 2026'ను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈనెల 27, 28 తేదీలలో నిర్వహించనుంది. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మార్గదర్శనంలో స్టూడెంట్ ఆర్గనైజింగ్, లీడర్ షిప్ కమిటీ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది. ముందస్తు వేడుకలతో ఈ యేడాది ప్రమాణ ఆరంభమైంది. ఇందులో నృత్య, పాటల పోటీలు, ఆటో ఎక్స్ పో, ముఖాముఖి చర్చలను ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్లు అన్నింటిలో హైదరాబాద్ ప్రాంగణ అధికార మస్కట్ రోరోను ప్రదర్శిస్తున్నారు. ఇక తొలిరోజు ప్రమాణ 2026 ఆటో ఎక్స్ పోతో శుభారంభం కానుంది. ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, ప్రముఖ నేపథ్య గాయని గీతా మాధురి ప్రదర్శనతో పాటు ఐజీ చీూచీగ్ యొక్క హై-ఎనర్జీ డీజే సెట్ వంటివి అలరించనున్నాయి. చివరి రోజు, ఈనెల 28న, కశ్యప్ ప్రదర్శనలు, డీజే స్వాట్రెక్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం ప్రదర్శనను ప్రేక్షకులు వీక్షిస్తారు. వాటికి నృత్యం, సంగీతం, నాటకం, సాంస్కృతిక యుద్ధాలు వంటి ఉన్నత స్థాయి పోటీలు జతకలుస్తాయి. వీటికి అదనంగా, 'మూడు రోజులు.. మూడు అనుభూతులు' పేరిట మోటార్ స్పోర్ట్స్, గ్లామ్ అండ్ గాలా, ప్రధాన పాత్ర వంటి ఇతివృత్తాలతో నిర్వహిస్తున్నారు. ప్రమాణ ఉత్సవం కంటే ఎక్కువ. ఇది ఆచరణతో కూడిన అనుభవపూర్వక అభ్యాసం. ప్రణాళిక, బడ్జెట్, అమలు, సమన్వయం, సమయ నిర్వహణ వంటి విద్యార్థుల భవిష్యత్తు కెరీర్ కు అవసరమైన అన్ని ప్రధాన జీవన నైపుణ్యాలను ఆచరణాత్మకంగా నేర్చుకుంటారు. మరీ ముఖ్యంగా, ఆనందాన్ని ఆస్వాదిస్తూ నేర్చుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. బాధ్యత, వేడుకల సమతుల్యత ప్రమాణకు నిజమైన నిర్వచనం' అని ప్రమాణ విస్తృత ప్రభావాన్ని క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ వివరించారు. మొత్తంమీద, ప్రతిభ, నాయకత్వం, అభ్యాసం వంటివి తరగతి గదికి మించి నేర్చుకునే శక్తివంతమైన వేదికగా ప్రమాణ 2026 నిలుస్తుంది.

# ఇష్టపడి చదవండి.. లక్ష్యాన్ని సాధించండి - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్









**- పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే ప్రత్యేక తరగతులు ప్రారంభం**

**- 8 వేల మంది విద్యార్థులకు సొంత నిధులచే ప్రత్యేక మోటివేషన్ క్లాసులు, పరీక్షా సామాగ్రి పంపిణీ**

ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్లో పటాన్ చెరు, జెపి కాలనీ డివిజన్లతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ఇంద్రేశం మున్సిపాలిటీ, పటాన్చెరు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 3000 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రయ్యచే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంట్లో ఫోన్లు, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధులచే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర రావు నాయక్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల హెడ్ మాస్టర్లు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూట్యూబర్ కోమలి ఆత్మహత్య.. కలచివేస్తున్న డైరీలోని చివరి మాటలు

కువైట్‌లో ఉన్న తల్లికి చివరిసారిగా మెసేజ్ పంపిన కోమలి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులుహైదరాబాద్‌లో సోమవారం ఓ యువ యూట్యూబర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. విశాఖపట్నంకు చెందిన బోను కోమలి (21) నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీఎస్సీ చదువుతూ, పార్ట్‌టైమ్ యూట్యూబర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె తాను అద్దెకు ఉంటున్న ఫ్లాట్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ప్రేమ విఫలం కావడమే ఆమె మరణానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనా స్థలంలో ఆమె రాసిన ఓ డైరీ నోట్ పోలీసులకు లభించింది. "ముందుకు సాగిపోవాలంటే భయంగా ఉంది. ఎందుకంటే ఒకవేళ అతను తిరిగి వస్తే? నేను అతడిని వదిలేయాలని తెలుసు. అతను నా వాడు కాదని కూడా నాకు తెలుసు. నాతో ఉండటానికి అతను ప్రయత్నించడం లేదనీ తెలుసు. అయినా నాలోని ఏదో ఒక భాగం అతని కోసం ఇంకా ఎదురుచూస్తూనే ఉంది. ఏదో ఒక రోజు అతను నన్ను ఎంచుకుంటాడని ఆశిస్తూనే ఉంది" అని కోమలి తన డైరీలో ఆవేదన వ్యక్తం చేసింది. తాను పూర్తిగా దూరంగా వెళ్లిపోయిన తర్వాత, అతను వెనక్కి తిరిగి తన కోసం చూస్తే ఏం చేయాలనే భయం తనను వెంటాడుతోందని ఆ నోట్‌లో రాసింది. కోమలి గత మూడేళ్లుగా ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్/యూట్యూబర్‌తో ప్రేమలో ఉన్నట్లు తెలిసింది. అయితే, కొన్నాళ్ల క్రితం వీరిద్దరూ విడిపోయినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆరు నెలల క్రితం కూడా ఆమె ఒకసారి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పోలీసులు గుర్తించారు.సోమవారం తెల్లవారుజామున కువైట్‌లో పనిచేస్తున్న తన తల్లి సత్య వరలక్ష్మికి "ఐ లవ్యూ మమ్మీ సో మచ్" అని, తమ్ముడిని జాగ్రత్తగా చూసుకోమని కోమలి మెసేజ్ పంపింది. ఆ తర్వాత ఆమె ఫోన్‌కు ఎన్నిసార్లు కాల్ చేసినా స్పందన లేకపోవడంతో ఆందోళన చెందిన ఆమె తల్లి, హైదరాబాద్‌లోని స్నేహితులకు సమాచారం ఇచ్చారు.

## బీఆర్ఎస్ లో చేరిన జంగంపేట కాంగ్రెస్ నాయకుడు

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జీఎంఆర్**



రాష్ట్ర ప్రజలందరూ తిరిగి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట చెందిన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి రాంబాబు గురువారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల కృషితో నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జెండా ఎగర వేసామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీనీ అభివృద్ధి పథంలో తీసుకొని పోవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, గంగారెడ్డి, శంకర్, శ్రీకాంత్ గౌడ్, వెంకట్ రెడ్డి, మధు, దుర్గేశ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ రావు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సహకరించండి

**- తోషిబా యాజమాన్యాన్ని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్**



పటాన్ చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తోషిబా యాజమాన్యాన్ని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారంలో గల తోషిబా పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు పరిశ్రమ యాజమాన్యం సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ప్రధానంగా ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడం జరిగిందని, శాశ్వత ప్రతిపాదికన అమీన్ పూర్ పరిధిలోని సర్వేనెంబర్ 993లో కళాశాల భవనం, హాస్టల్ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. నిధుల కొరత మూలంగా భవన నిర్మాణ పనులు ముందుకు కొనసాగడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కళాశాల, హాస్టల్ భవన నిర్మాణాల కోసం 45 కోట్ల 70 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు అంచనాల రూపొందించడం జరిగిందని వారి దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని పారిశ్రామిక రంగానికి అత్యంత ఆవశ్యకమైన ఇంజనీర్లను తయారు చేయడంలో పాలిటెక్నిక్ కళాశాల కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ భవనాల నిర్మాణ కోసం పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పరిశ్రమ యాజమాన్యాకి విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లో పరిధిలో పారిశుధ్య నిర్వహణలో కీలకమైన వాహనాల కొనుగోళ్లకు సైతం సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులు అతి త్వరలో యాజమాన్యంతో చర్చించి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమ సిఎండి హిరోషి ఫురుట, డైరెక్టర్ మానవ వనరుల విభాగం కట్టుతోషి మారుమోతో, హెచ్ఆర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇక మాజీ సైనికులకు రైల్వేలో ఉద్యోగాలు...

## ఆర్మీతో కీలక ఒప్పందం

**మాజీ సైనికుల కోసం రైల్వే శాఖలో 5,000 ఉద్యోగాలు**

**కాంట్రాక్టు పద్ధతిలో పాయింట్స్‌మెన్ పోస్టుల భర్తీకి నిర్ణయం**

**భారత సైన్యంతో రైల్వే శాఖ కొత్త సహకార ఒప్పందం**

**రిటైర్డ్ సైనికులు, అగ్నివీరులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం**

**మాజీ సైనికులు, అగ్నివీరులకు రైల్వే ఉద్యోగాల్లో రిజర్వేషన్లు**



మాజీ సైనికులు, అగ్నివీరులకు అండగా నిలిచేందుకు భారత రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దేశ సేవలో రిటైర్ అయిన సైనికులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో భారత సైన్యంతో ఒక కొత్త సహకార ఒప్పందం (ఫ్రేమ్‌వర్క్ ఆఫ్ కోఆపరేషన్) కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా, తక్షణమే 5,000 మందికి పైగా మాజీ సైనికులను కాంట్రాక్టు పద్ధతిలో 'పాయింట్స్‌మెన్'గా నియమించుకోనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

సైనిక సేవ నుంచి పౌర జీవితంలోకి మారే సిబ్బందికి ఈ చొరవ ఎంతో భరోసా ఇవ్వనుంది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో ఖాళీగా ఉన్న పోస్టులను వేగంగా భర్తీ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. రెగ్యులర్ నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ కాంట్రాక్టు కొనసాగుతుంది. ప్రస్తుతం జోనల్, డివిజనల్ స్థాయిలలో 5,000కు పైగా లెవెల్-1 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని రైల్వే శాఖ తెలిపింది. నియామక ప్రక్రియను సులభతరం చేసేందుకు ఇప్పటివరకు తొమ్మిది రైల్వే డివిజన్లు సంబంధిత ఆర్మీ విభాగాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ నియామకాలను వేగవంతం చేయడానికి రైల్వే డివిజన్లతో చురుకుగా సమన్వయం చేసుకోవాలని ఆర్మీ రిక్రూటింగ్ యూనిట్లను కూడా కోరారు.రిటైర్డ్ సైనిక సిబ్బంది సంక్షేమం, పునరావాసం తమ విధానంలో ముఖ్యమైన భాగమని రైల్వే శాఖ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే, మాజీ సైనికులకు లెవెల్-2, ఆపై స్థాయి పోస్టులలో 10 శాతం, లెవెల్-1 పోస్టులలో 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఇదే తరహాలో, అగ్నివీరుల కోసం లెవెల్-2, ఆపై స్థాయి పోస్టులలో 5 శాతం, లెవెల్-1 పోస్టులలో 10 శాతం రిజర్వేషన్లు కేటాయించారు. 2024, 2025 సంవత్సరాల్లో రైల్వే విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లలో మాజీ సైనికుల కోసం మొత్తం 14,788 పోస్టులను రిజర్వ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ వివరించింది.

# ధర్మపురి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పరిశీలన

:జగిత్యాల జిల్లా : ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పలు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గోదావరి నది తీర ప్రాంతాలు, దేవాలయ ప్రాంగణం, కళ్యాణ మండపం, కోనేరు, ఇసుక స్తంభం తదితర ప్రాంతాలను సందర్శించి జరుగుతున్న పనులను సమీక్షించారు. మిగిలిన పనులు ఉన్నట్లయితే సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం ధర్మపురిలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు (జాతర)-2026 నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్తో కలిసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, శానిటేషన్ చర్యలు, ఆరోగ్య శిబిరాలు, అగ్నిమాపక సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బ్రహ్మోత్సవాల కోసం ప్రత్యేక అధికారులను నియమించినట్లు పేర్కొన్న కలెక్టర్, కేటాయించిన బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా నిర్వహించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో, డీఆర్డీఓ, డీపీఆర్ఓ, ఈఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, దేవస్థాన కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, మున్సిపల్ కమిషనర్, దేవస్థాన ఈవో, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## పోచమ్మ తల్లి బోనాల్లో పాల్గొన్న దావ వసంత సురేష్





:జగిత్యాల రూరల్ మండలం రఘురాములకోట గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, అరె రాజన్న, అదిరెడ్డి, అరె శేఖర్, మల్లేశం, రాజేందర్, రాజశేఖర్, రంజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బోనాల వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## ఈషా, గౌతమ స్కూల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్






:జగిత్యాల పట్టణంలోని ఈషా, గౌతమ స్కూల్ వారి "పవర్ ప్లే 2026" స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ పాల్గొని స్పోర్ట్స్ మీట్ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రౌండ్లో ఆడాల్సిన పిల్లలు మొబైల్ ఫోన్లలో గేమ్స్ ఆడుతున్న పరిస్థితి ఆందోళనకరమని అన్నారు. 16 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు సోషల్ మీడియా అకౌంట్స్ నిషేధించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసిందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని, క్రీడలు మానసిక ఉల్లాసం మరియు ప్రశాంతతను కల్పించడమే కాకుండా పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాము, కౌన్సిలర్ చీటి లక్ష్మీనారాయణ, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్, కోశాధికారి డా. సుధీర్, నాయకులు కొలగని సత్యం, కరస్పాండెంట్ కంది అన్నపూర్ణ కైలాసం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ నూతన చైర్పర్సన్గా సమీండ్ల వాణి శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ





నియోజకవర్గ ఇంచార్జీ :జగిత్యాల : జగిత్యాల మున్సిపాలిటీ నూతన చైర్పర్సన్గా సమీండ్ల వాణి శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ స్పందన ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సమీండ్ల వాణి శ్రీనివాస్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, సీనియర్ నాయకులు గట్టు సతీష్, కౌన్సిలర్లు, అధికారులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో పారిశుధ్యం, పచ్చదనం, టౌన్ ప్లానింగ్ మరియు పట్టణ ప్రధాన సమస్యలపై నూతన పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. త్వరితగతిన జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి ప్రధాన సమస్యలు మరియు బడ్జెట్ కేటాయింపులపై చర్చించాలని సూచించారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు

## ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే శిక్ష లు తప్పవు - ఆర్డీవో జీవాకర్ రెడ్డి





:జగిత్యాల జిల్లా, కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు చెందిన ఆదర్శనగర్ లో కల పట్టా భూమి సర్వే నెంబర్ 1492 (విస్తీర్ణం ఎ.3-17 గుశీ.) స్థలము యందు గుర్తు తెలియని వ్యక్తులు వేసిన దారిని తొలగించి, కందకం తీసిన వాటిని కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి: జివాకర్ రెడ్డి, కోరుట్ల తహశీల్దార్: కృష్ణ చైతన్య, మండల సర్వేయర్ కుమారస్వామి లు సందర్శించి, పరిశీలించారు, ఈ కార్యక్రమం లో ఆలయ ఛైర్మన్: ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, చిట్యాల పద్మ, మరియు ఈఓఎమ్ విక్రమ్, జూ అసిస్టెంట్ పి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ రివ్యూ






:జగిత్యాల : 2027లో జరగనున్న గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా పుష్కరాలు నిర్వహించబడనున్న నేపథ్యంలో భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులపై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర సదుపాయాలు, ఆలయాల అభివృద్ధి పనులకు సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. మావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, డీపీఓ, డీఎస్పీలు వెంకటరమణ, రఘుచందర్, ఆర్ అండ్ బి ఈఈ, మిషన్ భగీరథ ఈఈ, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల పశువైద్య విశ్వవిద్యాలయం లో మాంసపు ఉత్పత్తుల పై శిక్షణ





జగిత్యాల జిల్లాలో పి. వి. నరసింహ రావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలో భాగమైన పశు వైద్య కళాశాల, కోరుట్లలో పశు ఉత్పత్తుల సాంకేతిక విభాగంలో 26-02-2026 రోజున 25 మంది ఎస్. సి. లబ్ధిదారుల కోసం మాంస ఉత్పత్తి మరియు విలువ జోడింపు మాంసం ఉత్పత్తులపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంలో అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ గారు మాంస ఉత్పత్తి మరియు మాంస ప్రాసెసింగ్ ప్రాముఖ్యతపై వివరంగా మాట్లాడారు. అలాగే, ఎక్కువ పోషక విలువ కలిగిన ఆహారాల వైపే మారడం తగిన అవసరం ఉందని ముఖ్యంగా వెల్లడించారు. చిన్న స్థాయి వ్యవసాయంలో కుందేలు పెంపకం (రాబిట్రీ), పంది పెంపకం (పిగ్గరీ), గొర్రెలు మరియు మేకల పెంపకం, కోళ్ల పెంపకం తో పాటు క్వైల్ పెంపకం వంటి అంశాలపై కూడా వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఈ కుమార్ , డాక్టర్ సుష్మ, డాక్టర్ అనిత, డాక్టర్ శిరీష, డాక్టర్ భవ్య, డాక్టర్ రాజు, డాక్టర్ అర్చన, డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ ఆలియా తహసీన్ పాల్గొన్నారు. ఈ శిక్షణకు అవసరమైన నిధులను హైదరాబాద్ జాతీయ మాంస పరిశోధన సంస్థ డైరెక్టర్ అందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో నిధులు సమకూర్చడం లో సహకరించిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. పి. బస్వా రెడ్డి మరియు డాక్టర్ యోగేష్ గడేకర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు మరియు శిక్షణ-పుస్తకాన్ని అందించారు మరియు రైతుల నుండి అభిప్రాయాన్ని తీసుకున్నారు.

# డిజిటల్ హెల్త్ కార్డు ల పై అపోహలు వద్దు



### ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి

:ప్రభుత్వం జారీ చేయబోయే డిజిటల్ హెల్త్ కార్డులపై అపోహలు వద్దని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్లో పని చేస్తూ ఈనెల లో ఉద్యోగ విరమణ పొందుతున్న రాళ్ల బండి సావిత్రి మోహన్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ (సోషల్) సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైనారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ కార్డుల నిర్వహణ ప్రత్యేక ట్రస్ట్ ద్వారా నిర్వహణ ఉంటుందని వారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్స్ కు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ ఈ స్కీము అన్లిమిటెడ్ గా వర్తిస్తుందని వారన్నారు. అదేవిధంగా సర్వీసు రూల్స్ కు త్వరలోనే పరిష్కారం లభించి పదోన్నతులు వస్తాయని వారన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం శాసనమండలిలో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, పిఆర్సి సాధన కోసం త్వరలోనే ఉద్యమిస్తామని అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే, సేవకు కాదు అని ఉద్యోగ విరమణ అనంతరం సేవ చేయాలని వారు అన్నారు అనంతరం సావిత్రి గారి సేవలను కొనియాడారు సావిత్రి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, పీ ఆర్ టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ సుజాత, జిటిఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ ఘటనపై బుగ్గారం మండల కేంద్రంలో నిరసన



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఫిబ్రవరి 18, 2026 న జరిగిన విషాదకర ఘటనలో రజక కులానికి చెందిన గణేష్-మౌనిక దంపతుల రెండు నెలల పసిపాప హత్యకు గురై మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురి చేసింది. అగ్రకుల ఆధిపత్య ధోరణి మరియు దురహంకారమే ఈ దారుణానికి కారణమని పలువురు సామాజిక సంఘాల నాయకులు ఆరోపించారు.ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన జగిత్యాల జిల్లా, బుగ్గారం మండలానికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, రజక సంఘం మరియు ఇతర సామాజిక సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చట్టపరమైన శిక్షలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, "ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉన్నాయి. కుల ఆధిపత్యం పేరుతో జరిగే హింసాత్మక ఘటనలు భారత రాజ్యాంగ విలువలకు విరుద్ధమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం, భద్రత కల్పించాలని మరియు కేసును వేగంగా విచారించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమంలో పలువురు నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పోగుల చిలుకన్నా, అంజయ్య రజక, రమేష్ రజక, రాజన్న రజక, రాచకొండ పోషరాజు రజక, శ్రీనివాస్ రజక, తాడూరి కొమురయ్య రజక, వెంకట్ రజక, రాజేష్ రజక, అజయ్, నగేష్, సందీప్, బొడ్డు శ్రీను పాల్గొన్నారు.అదేవిధంగా యాదవ సంఘం నాయకులు మల్లేష్, సంతోష్, అంబేద్కర్ సంఘం నాయకులు స్వామి, దబ్బెట సురేష్, జితేందర్, శంకర్, పెద్దిరాజు, మండల దీజ ాాజ ాా జీూజ నాయకులు రాజేందర్, వెంకటస్వామి, అనిల్, విష్ణు, జశ్వంత్, రాజు, శంకర్, వెంకటేష్, ఆర్యన్, సిద్దు, తేజ, అభి, రాహుల్, దివాకర్, గణేష్ తదితర యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఉద్యోగులకు ఆరోగ్య భీమా ప్రకటించడం పట్ల హర్షం

### నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ



ఉద్యోగులకు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభత్వం ప్రకటించిన ఆరోగ్య భీమా పథకాల పట్ల ఉద్యోగులు హర్షం ప్రకటించారని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ తెలిపారు.గురువారం నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా కార్యవర్గ సమావేశం సంఘం కార్యాలయంలో అరుణ అధ్యక్షతన జరుగగా పలు తీర్మాణాలు చేశారు.భవిష్యత్తు కార్యాచరణ, సంఘం పటిష్టత, సభ్యుల ఐక్యత, ఉద్యోగుల ప్రయోజనం కోసం ప్రభుత్వం ప్రకటించిన స్కిముల పట్ల సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూసమావేశం తీర్మానంచేసిందని అరుణ తెలిపారు.సమావేశంలో కార్యదర్శి నారాయణ, కోశాధికారి సతీష్, భాగ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్






:కోరుట్ల పట్టణంలోని పి ఆర్ బి ఎమ్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బి లత సందర్శించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ, కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్ర ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు మరియు నిర్వహణ విధానాన్ని వారు సమీక్షించి ప్రశంసించారు. కేంద్రంలో క్రమశిక్షణతో పాటు పారదర్శకంగా నిర్వహణ జరుగుతుందని అధికారులు అభినందించారు.

## సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



:సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆర్జీ్త్రీ వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్జీ 3 జనరల్ మేనేజర్ మధుసూదన్. ఏ ఎల్ పి జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ఆవిష్కరించారు .ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్జీ 3 తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పన్నూరు గ్రామ ఉపసర్పంచ్ కావేటిమల్లేశ్వరి, ఎస్సీ ఎస్టీ నాయకులు ఓసిపి టు పిట్ పిసెక్రెటరీ బోటుకు కుమార్, ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ శంకర్ దయాల్ శర్మ ఆర్ జి త్రీఆర్గనైజర్ సెక్రెటరీ విజయ్ కుమార్ ఆర్ జి 3 ఆర్గనైజింగ్ సెక్రటరీ పేగ శైలజ కనుకుంట్ల బానేష్ కల్లేపల్లి లక్ష్మణ్ తదితరులు ఎస్సీ ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఉ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ అధికారులు

:ల్లా






వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేసినటట్లు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ గారు తెలిపారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని అన్నారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కోరుట్ల పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరిశీలన




:జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అరైవ్ ఆలివ్ లో భాగంగా కోరుట్ల పట్టణంలోని నంది చౌరస్తా వద్ద కోరుట్ల సీఐ బి సురేష్ బాబు ఆధ్వర్యంలో, కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవి మరియు వారి సిబ్బంది ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ఆల్కహాల్ సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారినీ కోర్టువారి యందు హాజరు పరిచి తగు జైలు శిక్ష లేదా జరిమానా విధించబడును.


# బాలి ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా.. అయితే, ఈ విషయం తెలుసుకోవాల్సిందే..!





ఇండోనేషియాలోని బాలి అందమైన ద్వీపం అనే సంగతి అందరికి తెలిసిందే. అది ప్రపంచ ప్రసిద్ధిచెందిన గమ్యస్థానం కావడంతో నిత్యం టూరిస్టులతో రద్దీగా ఉంటుంది. అలాంటి ప్రదేశంలో ఇకపై టూరిస్టులు బైక్ రైడింగ్ చేసే అవకాశం లేకుండాపోనుంది. అందుకు సంబంధించిన చర్యలను అధికారులు త్వరలోనే అమలుచేయనున్నారు. బాలిలో సందర్శనీయ ప్రాంతాలను చూడటానికి టూరిస్టులు ఎక్కువగా మోటార్ బైక్‌లను అద్దెకు తీసుకొని విహరిస్తుంటారు. కొన్ని కారణాల నేపథ్యంలో అధికారులు త్వరలోనే టూరిస్టులకు బైక్ రైడింగ్ బ్యాన్ చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. బాలిబాలిని సందర్శించే చాలా మంది టూరిస్టులు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా పోలీసులకు చిక్కుతున్నారని తెలిసింది. దీంతో పర్యాటకులపై ఎక్కువ మొత్తం ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సమీప భవిష్యత్తులోనే అధికారులు టూరిస్టులపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఈ కొత్త నిబంధన ఎప్పుడు అమలులోకి వస్తుందనే దానిపై స్పష్టత లేకున్నా అది త్వరలోనే అమలుచేయబోతున్నారని తెలిసింది. పర్యాటకులు చాలా మంది వ్యాలిడ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్‌లు లేకుండా, కొన్ని సందర్భాల్లో నకిలీ లైసెన్స్‌లతో వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడుతున్నారని తెలిసింది. దీంతో అలాంటి వాటిని అరికట్టాలనే ఉద్దేశంతో స్థానిక ప్రభుత్వం కొత్త నిబంధనలను తీసుకురావాలని చూస్తోంది. బైక్ రైడింగ్‌కు ప్రత్యామ్నాయంగా ట్రావెల్ ఏజెంట్లు అందించే కార్లను వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే, ఈ నిర్ణయంపై స్థానిక టూర్ ఆపరేటర్లు పెదవి విరుస్తున్నారు. పెరిగిన ట్రాఫిక్ రద్దీని తోసిపుచ్చలేని పరిస్థితుల్లో.. ప్రతి ఒక్కరూ ఆ ద్వీపంలో తిరగడానికి కార్లను ఉపయోగించడం ప్రారంభిస్తే వాహనాల రద్దీ మరింత పెరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ ద్వీపం చుట్టూ అనేక పర్యాటక ఆకర్షణలు, మారుమూల ప్రాంతాలు ఉన్నాయని, వాటన్నింటినీ కార్లలోనే వెళ్లిరావడం కుదరదని అంటున్నారు. అలాంటి ప్రదేశాలకు ద్విచక్ర వాహనాలే ఉత్తమమని సూచిస్తున్నారు. అలాగే ఈ మోటర్‌బైక్‌ల వినియోగంతో టూరిస్టులు సొంతంగా విహరించే అవకాశం ఉంటుందని, దాంతో వారు తక్కువ సమయంలోనే మరిన్ని ప్రదేశాలు తిరిగి రావచ్చని చెబుతున్నారు. కాగా, విదేశీ పర్యాటకులపై అన్నిరకాల మోటర్‌బైక్ రైడింగ్‌లను నిషేధించనున్నారా.. లేక ఈ నిబంధనను అమలు చేయడానికి మరికొన్ని మార్గాలు ఏమైనా ఉన్నాయా అనేది స్పష్టంగా తెలియరాలేదు. కానీ, ఒక్క విషయం మాత్రం కచ్చితంగా చెప్పొచ్చు. విదేశీ పర్యాటకులు బాలిని సందర్శించేటప్పుడు త్వరలో కఠిన నిబంధనలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మీరూ త్వరలోనే బాలికి వెళ్లాలనుకుంటే స్థానిక చట్టాలు, నియమ నిబంధనలను తెలుసుకొని పర్యటించడం మంచిది. అనవసరంగా లేనిపోని పనులు చేసి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దు.

## చలో ఊటీ..
## రూ. 9వేలకే ఆరు రోజుల ట్రిప్. పూర్తి వివరాలు




వేసవి సెలువులు ముగిసేందుకు సమయం దగ్గరపడింది. దీంతో చాలా మంది టూర్‌లకు ప్లాన్‌లు చేస్తున్నారు. మీలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ప్రత్యేకంగా ఓ మంచి టూర్ ప్యాకేజీని అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ టూర్ కర్ణాటకలోని పలు ప్రాంతాల మీదుగా సాగుతుంది. మొత్తం 5 రాత్రులు, 6 రోజులుగా వేసవి సెలువులు ముగిసేందుకు సమయం దగ్గరపడింది. దీంతో చాలా మంది టూర్‌లకు ప్లాన్‌లు చేస్తున్నారు. మీలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ప్రత్యేకంగా ఓ మంచి టూర్ ప్యాకేజీని అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ టూర్ కర్ణాటకలోని పలు ప్రాంతాల మీదుగా సాగుతుంది. మొత్తం 5 రాత్రులు, 6 రోజులుగా ఈ ట్రిప్ సాగుతుంది. బెంగళూరు - ఊటీ - మైసూర్ పేరుతో తీసుకొచ్చిన ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..

**మొదటి రోజు:** టూర్‌లో భాగంగా తొలి రోజు మధ్యాహ్నం హైదరాబాద్‌లో టూర్ ప్రారంభమవుతుంది. యాత్రి నివాస్ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు, బషీర్‌బాగ్ నుంచి సాయంత్రం 4 గంటలకు బస్సు బయలుదేరుతుంది. రాత్రంతా ప్రయాణించి ఉదయం బెంగళూరు చేరుకుంటారు.

**రెండో రోజు:** రెండో రోజు బెంగళూరులో లోకల్ సైట్ విజిటింగ్ ఉంటుంది. ఇందులో భాగంగా బుల్ టెంపుల్, లాల్ బాగ్, విశ్వేశ్వరయ్య మ్యూజియం, ఇస్కాన్ టెంపుల్ విజిటింగ్ ఉంటుంది. రాత్రి బెంగళూరులోనే బస చేయాల్సి ఉంటుంది.

**మూడో రోజు:** ఇక మూడో రోజు తెల్లవారుజామున 4 గంటలకు ఊటీ బయలుదేరాల్సి ఉంటుంది. మధ్యాహ్నానికి ఊటీ చేరుకుంటారు. ఆ తర్వాత లోకల్ సైట్‌సీయింగ్ ఉంటుంది. దొడ్డపెట, బొటానికల్ గార్డెన్ చూడొచ్చు. భోజనం తర్వాత రాత్రి ఊటీలో బస ఉంటుంది.

**నాలుగో రోజు:** టూర్‌లో నాలుగో రోజు ఉదయం మైసూర్ వెళ్తారు. సాయంత్రానికి మైసూరు చేరుకుంటారు. అనంతరం బృందావన్ గార్డెన్ సందర్శన ఉంటుంది. రాత్రికి భోజనం, మైసూరులో బస ఉంటుంది.

**ఐదో రోజు:** ఐదో రోజు ఉదయం 7 గంటలకు మైసూరు లోకల్ సైట్‌సీయింగ్ ఉంటుంది. ఇందులో భాగంగా చాముండేశ్వరి ఆలయం, మైసూరు మహారాజ ప్యాలెస్, బిగ్ బుల్ టెంపుల్ చూడొచ్చు. అనంతరం హైదరాబాద్ తిరుగు ప్రయాణం మొదలవుతుంది. రాత్రి మైసూర్ నుంచి తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది.


**ఆరో రోజు:** ఆరో రోజు తెల్లవారుజామున ఉదయం 06.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. దీంతో టూర్ ముగుస్తుంది.


**ధర విషయానికొస్తే..**

ఇక ఈ టూర్ ధర విషయానికొస్తే.. నాన్ ఏసీ బస్ ప్యాకేజీ పెద్దలకు రూ. 9,900, 5 నుంచి 12సంవత్సరాల పిల్లలకు రూ.7,920 ఉంటుంది. టూర్ ప్యాకేజీలో వోల్వో బస్సులో ప్రయాణం, నాన్ ఏసీ వసతి కవర్ అవుతుంది.

# యూరప్‌లోని ఆ రెండు దేశాలు ఉద్యోగులకు
# డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి..

యూరప్‌లోని స్పెయిన్, పోర్చుగల్ దేశాలు ఉద్యోగులకు తీపి కబురు చెప్పాయి. భారీ వేతనంతో పనిచేసేవారికి డిజిటల్ నోమాడ్ వీసాలను జారీ చేస్తున్నాయి. పూర్తి వివరాల కోసం ఇక్కడ చదవండి.అమెజాన్‌లో క్లాతింగ్, స్మార్ట్ వాచీలు, జ్యువలరీ లగేజీలపై 60% వరకు తగ్గింపు కొవిడ్-19 చాలా మందికి తమవారిని దూరం చేసి ఎనలేని బాధను మిగల్చడమే కాకుండా కొంత మందికి వర్క్ పరంగా కొంచెం రిలీఫ్‌ని ఇచ్చిందనే చెప్పాలి. కరోనా కారణంగా ఐటీ కంపెనీలన్నీ దాదాపు ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఆప్షన్ కల్పించింది. దీంతో చాలా మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆన్‌లైన్ వ్యవహారాలు చూసుకునేవారంతా ఇంటి నుంచే పని చేయడం మొదలెట్టారు. అయితే, ఇక్కడ కొంత మంది ఈ వర్క్ ఫ్రం హోమ్ అవకాశాన్ని కూడా తమకు నచ్చిన విధంగా ప్లాన్ చేసుకోవడం ప్రారంభించారు. కరోనా టైమ్‌లో ఇంట్లో నుంచే పనిచేసినా తర్వాత తమకు నచ్చిన చోటుకు వెళ్లి హాయిగా వర్క్ చేస్తూనే వెకేషన్ ట్రిప్‌లను ప్లాన్ చేసుకుంటున్నారు.





అలా ప్రత్యేకంగా సెలవులు పెట్టకుండానే తమకు నచ్చిన ప్రదేశాన్ని చూసొస్తున్నారు. అలాంటి వారికే ఇప్పుడు యూరప్‌లోని రెండు దేశాలు డిజిటల్ నోమాడ్ వీసాలను జారీ చేస్తున్నాయి. దీంతో ఉద్యోగులు ఇకపై ఆయా దేశాలకు వెళ్లి మరీ తమ పనులు కొనసాగించుకోవచ్చు. ఆ విశేషాల గురించి పూర్తిగా తెలుసుకుందాం.

**డిజిటల్ నోమాడ్ వీసాలంటే..**

ఈ కొత్త వీసాల విధానంతో ఉద్యోగులు తమ సొంత దేశంలో కాకుండా ప్రపంచంలోని ఉత్తమ ప్రదేశాల్లో విహరిస్తూ పని చేసుకునే సౌలభ్యం ఉంటుంది. ఇది ఒక విధంగా చెప్పాలంటే వర్క్ ఫ్రం అదర్ కంట్రీస్‌గా చెప్పుకోవచ్చు. అందుకు అనుగుణంగానే అనేక దేశాలు ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించడానికి డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి. తాజాగా ఆ జాబితాలో స్పెయిన్, పోర్చుగల్ చేరాయి. నివేదికల ప్రకారం 30 కన్నా ఎక్కువ దేశాలు పని చేసే నిపుణులకు, స్వయం ఉపాధి చేసుకునేవారికి ఈ 'డిజిటల్ నోమాడ్ వీసా'లను అందిస్తాయి. దీంతో సదరు వ్యక్తులు ఆయా దేశాల్లోని మారుమూల ప్రాంతాల నుండి కూడా పని చేసుకునేందుకు అనుమతిస్తారు.

**అదంత సులువేం కాదు..**

అయితే, డిజిటల్ నోమాడ్ వీసాలు పొందడం అంత సులువైన పనేంకాదు. అందుకు సంబంధించిన అర్హత ప్రమాణాలు చాలా కఠినమైనవనే చెప్పాలి. అందులో అతి ముఖ్యమైనది కనీస బ్యాంక్ బ్యాలెన్స్ కలిగి ఉండటం లేదా ఆయా దేశాలను బట్టి మారే నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించడం. ఉదాహరణకు పోర్చుగల్‌ను తీసుకుంటే.. ఆ దేశంలో కనీస వేతనం కన్నా పర్యాటకులు నాలుగు రెట్లు సమానమైన నెలవారీ ఆదాయాన్ని కలిగి ఉండాలి. అలా ప్రస్తుత కరెన్సీ ప్రకారం లెక్కిస్తే నెలకు ఆ3,040 పోర్చుగల్‌లో సంపాదిస్తే అది మనవద్ద సుమారు ?2.7 లక్షలు కలిగి ఉండాలి. అలా మీరు కూడా ఆ రెండు యూరప్ దేశాల్లో ఎక్కడైనా విహరిస్తూ వర్క్ చేసుకోవాలనుకుంటే అందుకు సంబంధించిన విషయాలను ఇక్కడ తెలుసుకోవచ్చు.

**స్పెయిన్ వీసా కావాలంటే..**

స్పెయిన్ అందించే డిజిటల్ నోమాడ్ వీసా పొందాలనుకుంటే వారు స్వయం ఉపాధి కలిగి ఉండాలి. అందుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు చూపించాలి. ఫ్రీలాన్సర్లు వారి పనికి సంబంధించిన రుజువులను, ఆర్థిక వనరులను చూపించాలి. అలాగే స్పెయిన్‌లో కాకుండా ఇతర దేశాల్లో ఉన్న కంపెనీల్లో పనిచేసే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వారికి రిమోట్‌గా పని చేయడానికి గల అనుమతులు ఉండాలి. స్పానిష్ సంస్థల నుండి గరిష్టంగా 20 శాతం సంపాదించే వారు కూడా ఈ వీసా పొందడం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివసించని వారు, స్పెయిన్‌లో చట్టవిరుద్ధంగా నివసించని వ్యక్తులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

**అక్కడ ఎంతకాలం ఉండొచ్చు..**

ప్రస్తుతం స్పెయిన్ ఈ వీసాలను ఒక ఏడాది కాలవ్యవధితో అందిస్తోంది. అయితే, ఒక వ్యక్తి స్పెయిన్‌లో టూరిస్ట్ వీసాపై ఉన్నట్లయితే వారు అక్కడి నుండే మూడు సంవత్సరాల పాటు ఉండేందుకు %ణచీఎ% కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత వారి వీసాను ఐదు సంవత్సరాల వరకు పునరుద్ధరించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. అది కూడా వారు ఏడాదిలో ఆరు నెలల పాటు స్పెయిన్‌లో ఉంటేనే అర్హులవుతారు.

**పోర్చుగల్ వీసా కావాలంటే..**

ఇక పోర్చుగల్ %ణ%8 డిజిటల్ నోమాడ్ వీసా కోసం ఎవరైనా స్వయం ఉపాధి పొందేవారు, ఫ్రీలాన్సర్లు, వారి పనికి రుజువును చూపించుకోగల వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిమోట్‌గా పని చేయడానికి అనుమతి ఉండే ఉద్యోగులై ఉండాలి. పోర్చుగల్ బయట ఉన్న కంపెనీల్లో ఉద్యోగి ఎవరైనా అప్లై చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివాసం ఉండని వారు కూడా ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు...

**అక్కడ ఎంత కాలం ఉండొచ్చు..**

పోర్చుగల్‌కు వలస వెళ్లాలని చూస్తున్న రిమోట్ కార్మికుల కోసం రెసిడెన్సీ పర్మిట్ కార్డ్ లేదా పాస్‌పోర్ట్ వీసాను అందిస్తోంది. అయితే, ఈ దేశం కూడా డిజిటల్ నోమాడ్ వీసాలను ఏడాది కాలవ్యవధితోనే అందిస్తోంది. మరోవైపు పర్మిట్ కార్డ్ రెండేళ్లపాటు చెల్లుబాటవుతుండగా దాన్ని మూడేళ్లకు పునరుద్ధరించుకునే వెసులు బాటు ఉంది. దీంతో మీరూ ఏదైనా కంపెనీలో పనిచేస్తూ భారీ జీతం పొందుతున్నవారైతే ఆలస్యం చేయకుండా ఈ వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చు

# పంటల బీమా.. అన్నదాతకు ఉంటుందా ధీమా..!



ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగినప్పుడు రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టారు. 2019 ఖరీఫ్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చారు. ఇది ఏపీ వరకు మాత్రమే పరిమితం. పంటల బీమా పథకానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉచిత పంటల బీమా రైతుల్లో ధీమా పెంచింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలన్నింటికీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించింది. రుణాలు తీసుకునే రైతుల్కైనా, తీసుకోని వారైనా పంటల బీమా కింద ఒక రూపాయి చెల్లించి తాము పండిరచే పంటను బీమా చెల్లించుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఇ-పంటను నమోదు చేసే సమయంలోనే రైతు తన పేరును నమోదు చేయించుకోవచ్చు. దీంతో రైతులు పెద్దఎత్తున తమ పంటల్ని బీమా చేయించుకుంటున్నారు. 2018తో పోల్చుకుంటే 2021 బీమా చేయించుకున్న రైతుల సంఖ్య రెట్టింపు అయింది. 2018లో 16.69 లక్షల మందిగా ఉన్న రైతుల సంఖ్య ఇప్పుడు సుమారు 35 లక్షలు దాటినట్టు వ్యవసాయ శాఖ అంచనా. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడానికి నెల ముందు ప్రభుత్వం పంటల బీమా ప్రకటన ఇస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులు విధిగా పంటల బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇ-పంటలో నమోదు చేసుకోవడం అనివార్యం. రైతు భరోసా కేంద్రాల్లో చేయించుకోవాలి.

దీనికి ఆధార్ కార్డు కావాలి. సాగుదారుడి వివరాలు కావాలి. నోటిఫైడ్ ప్రాంతంలో నోటిఫై చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుంది. సాగుదారులందరూ గ్రామ సచివాలయంలోని వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏ, వీఆర్వో ద్వారా ఇ-పంటలో తమ పంటల్ని నమోదు చేయించుకోవాలి. కచ్చితమైన సమాచారం కోసం, ఏ పంటను సాగు చేశారో, ఎంత చేశారో తెలుసుకోవడానికి ఇది కచ్చితంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉచిత పంటల బీమా అమలుతో బీమా చేయించుకునే విస్తీర్ణం కూడా పెరిగింది. 2018 లో 18.57 లక్షల హెక్టార్లుగా ఉన్న బీమా విస్తీర్ణం 2019 నాటికి 30.98 లక్షల హెక్టార్లకు చేరింది.

అంటే దాదాపు 168 శాతానికి పైగా పెరిగింది. 2021లో సుమారు 35 లక్షల హెక్టార్లకుపైగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు విడివిడిగా నోటిఫికేషన్లు ఉంటాయి. పంటల బీమా బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్‌గా నియమించింది. దిగుబడి ఆధారంగా గుర్తించిన పంటలు (2021-2022లో) వరి, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన, మినుము, పెసర, కంది, వేరుశనగ (ర్షాధారం, వర్షాధారితం కానిది), పొద్దు తిరుగుడు, ఆముదం, చెరకు, పత్తి, మిరప, పసుపు, కొర్ర, ఉల్లి వాతావరణం ఆధారంగా గుర్తించిన పంటలు- పత్తి, అరటి, పసుపు, ఎర్ర మిరప, దానిమ్మ, వేరుశనగ, టమాటా, బత్తాయి, దాక్ష.

**రెండు రకాల బీమాలు..**

రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా, పునర్ వ్యవస్థీకరించిన వాతావారణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా అమలు చేస్తోంది.

**రెండు రకాల బీమాలు దిగుబడి ఆధారిత, వాతావరణ బీమాలు అమల్లో ఉన్నాయి..**

జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (జీసీఇఎస్) నిబంధనల ప్రకారం దిగుబడి ఆధారిత పంటల బీమా క్లెయిమ్స్‌ను, వాతావరణ ఆధారిత బీమా క్లెయిమ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వాతావరణ డేటా ప్రకారం పరిష్కరిస్తారు. క్లెయిమ్స్ పరిష్కారానికి బీమా కంపెనీలపై ఆధార పడకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పంట కోత ప్రయోగాలతో నిర్ధారణ- పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తారు. అకాల వర్షాలు, తుపానులు, వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు, పంట కోసిన తర్వాత 14 రోజుల లోపు పొలంలో ఆరబెట్టిన పంటకు అంటే పనల మీద లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్లాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే 72 గంటల్లోపల రైతువారి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా:..**

ఈ పథకంలో వాతావరణ అంశాల్కైన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, తేమ వాటిల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా అమలు చేస్తారు. ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా గుర్తించిన పంటలకు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చేస్తారు. ఏపీ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వారి వాతావరణ నివేదికను పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేస్తారు. రైతుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155251 నెంబర్‌కు ఉచితంగా ఫోన్ చేసి కనుక్కోవచ్చు. పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరిలో ప్రణాళిక శాఖ నుంచి నివేదికలు తీసుకుని మార్చి లేదా ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లిస్తారు.

పశువుల బీమా కోసం జగనన్న జీవక్రాంతి, పశుక్రాంతి, పశువుల బీమా పథకం అమల్లో ఉన్నాయి. గతంలో ఎకరానికి వరికి రూ. 7, 8 వందలు కట్టాల్సి వచ్చేది. ఇప్పుడది కేవలం ఒక్క రూపాయికే.. రైతులు పూర్తిగా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి. ఒక పంట పోతే మరోపంట పండిరచుకోవడానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది.

**రాష్ట్రంలో ప్రతి రైతునూ బీమా పరిధిలోకి తేవాలన్నదే లక్ష్యం**

రాష్ట్రంలో సాగుదార్లందర్నీ ఉచిత పంటల బీమా పరిధిలోకి తేవాలన్నది లక్ష్యమని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. ఏద్కైనా నష్టం జరిగినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా పరిహారానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను పరిష్కరిస్తాం. దీనివల్ల రైతులు ఒక పంట నష్టపోతే తర్వాత పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఈ పథకం సక్సెస్ కావాలంటే ఏమి చేయాలి**

ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలి. చాలా మంది రైతులకు ఉచిత పంటల బీమా పథకం ఉందని తెలియదు. కొందరికి అవగాహన ఉన్నా ఇది వచ్చేదా, చచ్చేదా అనే ధోరణిలో రైతులుంటున్నారు. అందువల్ల అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

ఇ-పంటలో నమోదు చేసే రోజే రూపాయి కట్టించుకుని బీమా చేయాలి. గ్రామ వ్యవసాయాధికారికి ఆయా గ్రామాల్లో ఉండే వాస్తవసాగుదెవరో తెలుసుగనుక ఆ ధృవపత్రాలు, ఈ ధృవపత్రాలంటూ చికాకు పెట్టకుండా నమోదు చేయాలి. పంట నష్టం అంచనా వేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా తక్షణమే ఇ-పంట ఆధారంగా నష్టాన్ని లెక్కించి రైతుల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం, మదింపు హేతుబద్ధంగా ఉండాలి. నష్టం అంచనాకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**రైతుల కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో కొన్ని..**

1. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతు కుటుంబాలు (26-11-2019 నాటికి) 45,82,505
. వీరిలో భూమి ఉన్న రైతు కుటుంబాలు : 44,57,732
. భూమి లేని కౌలు రైతు కుటుంబాలు : 1,24,773
. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మొత్తం : రూ. 5,230.24 కోట్లు
. త్వరలో లబ్ధి పొందనున్న రైతు కుటుంబాలు : 2,14,538
2. ధరల స్థిరీకరణ నిధి : రూ. 3 వేల కోట్లు
3. ప్రకృతి విపత్తుల నిధి : రూ. 4 వేల కోట్లు (ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు)
4. ముఖ్యమంత్రి అధ్యక్షతన అగ్రిమిషన్ ఏర్పాటు
5. ఆయిల్ ఫాం రైతుల గిట్టుబాటు ధరకు కేటాయించిన మొత్తం: రూ. 85 కోట్లు
6. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోల) సంఖ్య పెంపు: 171 నుంచి 271కి పెంపు
7. 45 వేల టన్నుల అరటి, 2 వేల టన్నుల మామిడి ఎగుమతి లక్ష్యం
8. బిందు సేద్యాన్ని 2.04 లక్షల హెక్టార్లకు పెంపు
9. రూ. 200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో విత్తన, ఎరువుల పరీక్షా కేంద్రాలు
10. తెగుళ్ల బారినపడ్డ కొబ్బరి చెట్ల తొలగింపునకు చెట్టుకు రూ. 1,000 సాయం
11. సరుగుడు, సుబాబుల్, జామాయిల్ రైతులకు సాయం
12. రైతు దినోత్సవంగా వైఎస్ జయంతి (జూల్కె -8)
13. కౌలు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు-2019
14. ఉచిత పంటల బీమా పథకానికి రూ. 2,163 కోట్లు
15. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్, 17 లక్షలకూ పైగా రైతులకు లబ్ధి
16. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7 లక్షల సాయం
17. రైతులకు వడ్డీ లేని రుణాల పథకం
18. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ రద్దు
19. శనగ రైతులకు క్వింటాల్‌కు రూ. 15 వందల చొప్పున మార్కెట్ వ్యత్యాస ధర చెల్లింపు
20. ఉచిత బోర్ల పథకం కింద 200 రిగ్గులను కొనుగోలుకు నిర్ణయం
21. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగి, వేర్‌హౌస్ ఏర్పాటుకు చర్యలు
22. త్వరలో సహకార రంగంలోని డ్కెరీలకు పాలు పోసే రైతులకు లీటరుకు రూ. 4 బోనస్
23. సహకార సొసైటీల ఆధునీకరణ, అభివృద్ధికి రూ. 120 కోట్లు
24. ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు
25. త్వరలో చిరుధాన్యాల బోర్డు
26. ఆచరణలోకి రానున్న వ్యవసాయ ఉత్పాదకాల దుకాణాలు
27. త్వరలో బయోపెస్టిసైడ్స్ నియంత్రణ చట్టం
28. స్కూలు విద్యార్థుల కోసం స్థానిక రైతుల నుంచే కోడిగుడ్ల కొనుగోలుకు చర్యలు
29. టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు పకడ్బందీ ఏర్పాట్లు
30. పగటి పూటే 9 గంటల విద్యుత్

ఆకుల అమరయ్య, సీనియర్ జర్నలిస్టు

# పండ్ల తోటల్లో చేపట్టవలసిన పనులు, సూచనలు..!

మామిడి పాదుల్లో కలుపు లేకుండా చేయాలి. ఆకు జల్లెడ గూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్ళను నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేత ఆకులు తినే ఆకుతేలు, బూడిద రంగులో ఉండే ముక్కు పురుగు, లేత ఆకుల నుండి రసం పీల్చే తేనె మంచు పురుగు, ఆకులను కత్తిరించే పెంకు పురుగు, రెమ్మ తొలిచే పురుగు, ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.



ఆకులపై వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చలు, ఆకు అంచులను, చివరలను బూడిద రంగులోనికి మార్చే పెస్టలోషియా, ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చరోగం ఉధృతిని గమనించి అవసరమైతే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ చొప్పున పిచికారి చేయాలి. ప్రధాన కొమ్మలపై నిద్రావస్థలో ఉన్న మొగ్గలు చిగురిస్తాయి. వీటిని తొలగించాలి. అరటి తోటలలో కలుపు లేకుండా జాగ్రత్తపడాలి. తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను ఎప్పటికప్పుడు కోసివేయాలి. ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే ప్రొపికొనజోల్ 0.1 శాతం లేదా టెబుకొనజోల్ ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 1.4 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి రెండు మూడుసార్లు 25 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి. తెల్లచక్కెరకేళి రకానికి రెండవ దఫా ఎరువులు వేయాలి. నిమ్మలో ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డోమిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. మంగునల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్‌గైట్ లేదా ఇథియాన్ ఏ 1 మి.లీ. లేదా ఫెన్జాక్విన్ ఏ 1 మి.లీ. లేదా స్పైరోమెసిఫిన్ ఏ 0.8 మి.లీ. గోళీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. కాండం మొదల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కందెన మచ్చ తెగులు (గ్రీజీ స్పాట్) నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా టెబుకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.ామలో ఎండుతెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు మొదలు పాదుల్లో పోయాలి. పశువుల ఎరువుతోపాటు ఒక్కొక్క మొక్కకు 250 గ్రా. వేపపిండి-నులిపురుగుల గ్రుడ్లను ఆశించి నష్టపరిచే పాసిలోమైసెస్ లిలేసినస్ శిలీంద్రము 25 గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ గుళికలు 60 గ్రా. వేయాలి. సపోటాకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పూత మొదలయ్యేటప్పుడు మొగ్గ తొలుచు పురుగు నివారణకు వేపగింజల కషాయం 5% లేదా వేపనూనె (0.15%) 5 మి.లీ./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నపుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి చిగుర్ల దశలో పురుగు మందులను మార్చి పిచికారీ చేయాలి. దానిమ్మ తోటల్లో అంతరకృషి చేసి, చెట్ల పాదుల్లో త్రవ్వకం చేసి కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలి.

రేగులో కాయదొలుచు పురుగు నివారణకు పాలిట్రిన్ 1 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 2-3 దఫాలుగా బఠాణి గింజ సైజు నుండి 10 రోజుల వ్యవధిలో అవసరం మేరకు మందులను కాయ పక్వానికి రావటం మొదలయ్యే ముందు వరకు పిచికారి చేయాలి.

బొప్పాయిలో సూక్ష్మధాతులోప నివారణకు 2.5 గ్రా. జింక్ సల్ఫేట్ మరియు 1 గ్రా. బోరాక్స్ లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలి. పండు ఈగ నివారణకు మిథైల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4%--%5 చొప్పున అమర్చాలి. బొప్పాయిలో జూల్కె-ఆగష్టు నెలల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ఒక మొక్క నుండి సంవత్సరానికి 700-800 గ్రా. పపెయిన్ లభ్యమవుతుంది. పపెయిన్‌ను తీసిన కాయలను టూటీ ఫ్రూటీ తయారీకి ఉపయోగించవచ్చు. సీతాఫలంలో పిండినల్లి నివారణకు 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆస్ట్రేలియన్ అక్షింతల పురుగులను (బదనికలు) తోటలలో వదలాలి. 50 గ్రా. ఫాలిడాల్ పొడి మందును చెట్టు పాదులో వేయాలి. ద్రాక్ష తోటలలో పక్షికన్ను మరియు బూడిద తెగులు కన్పించిన వెంటనే డ్కెఫెన్‌కొనజోల్ 25% ఇ.సి. 0.6 మి.లీ./లీ. గాని లేదా టెబుకొనజోల్ 25.9 యం/యం ఇ.సి.- 0.25 మి.లీ./లీ. లేదా క్రిసోక్సిమ్ మిథ్కెల్ 44.3% ఎస్.సి.-.6 మి.లీ./లీ. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 25%టెబుకొనజోల్ (50%) 75 డబ్ల్యు.పి. 0.25 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉసిరిలో తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పనసలో కాయలను కోసిన తరువాత ఎండిన రెమ్మలను తీసివేసి కాండం మీద వెలుతురు పడే విధంగా కొమ్మలను కత్తిరించి మరల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 3 గ్రా. చొప్పున పిచికారి చేసుకొని ఎరువులను వేసి తడిపెట్టాలి.


తోటపంటలు: జీడిమామిడి తోటలలో జూల్కె నెలలో కొమ్మ కత్తిరింపులు చేయనట్లయితే ఈ నెలలో చేసుకోవాలి. జూల్కె నెలలో ఎరువులు వేయడం కుదరని పక్షంలో ఈ నెలలో వేసుకోవాలి. వర్షాధార జీడి తోటలలో మొక్కకు వేయవలసిన మొత్తం మోతాదు ఎరువులను ఒకేసారి వేసుకోవాలి. కొబ్బరి చెట్టుపైభాగము శుభ్రం చేసుకోవాలి. అవసరమైనచో నీరు పెట్టవలెను. కొబ్బరిపై ఆశించు ఎర్రముక్కు పురుగు, మొవ్వ కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**ఎర్రముక్కు పురుగు యాజమాన్యము:** ఈ పురుగు ఆశించి చనిపోయిన మానులను సత్వరమే నరికి, చీల్చి తగులబెట్టాలి. ఎర్రముక్కు తల్లి పురుగులను గుంపుగా ఆకర్షించు కృత్రిమ ఎరను బక్కెట్లో ఉంచి, కొబ్బరి చెట్టు కాండమునకు 1 1/2 మీటర్ల ఎత్తులో అమర్చినచో, ఎర్రముక్కు తల్లి పురుగులు ఆకర్షితమయ్యి, బక్కెట్ లోపల గల విషాహారములో పడి చనిపోతాయి. సగం డొల్ల అయిన కాండములోని చెత్త, కుళ్ళు పదార్ధమును శుభ్రం చేసి, పుండుపై కోల్‌తార్ లేక జపాన్ బ్లాక్‌ను పూతగా పూయాలి. చెట్టు తొఱ్ఱను సిమెంట్, ఇసుక, కంకర రాళ్ళ మిశ్రమముతో పూడ్చినచో, చెట్టు బలంగా ఉండి, పెద్ద గాలులు వచ్చినపుడు పడకుండా ధృఢంగా ఉంటుంది.



**మొవ్వుకుళ్ళు తెగులు యాజమాన్యం:** మొవ్వుభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వుభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి.

**జీవనియంత్రణ పద్ధతి:** కొబ్బరి మొక్క మొవ్వుభాగంలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి. మొక్క వయస్సును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రా. ఒక సంవత్సరం మొక్కకు 10 గ్రా. అదే విధముగా 2,3,4,5 మరియు 5 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు గల మొక్కలకు 75,100,150,200 గ్రా. సుడోమోనాస్ టాల్క్ పొడిని వేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వుభాగం తడిచేలా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. నల్చమచ్చ తెగులు యాజమాన్యం: కొబ్బరి కాండముపై ఎటువంటి గాయము కలిగించరాదు. ఈ తెగులు లక్షణాలు కాండముపై కనిపించిన వెంటనే, ఆ భాగముపై ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని పేస్ట్‌గా తయారుచేసి పూయవలెను (50 గ్రా. పొడికి 25 మి.లీ. నీటిని కలిపిన పేస్ట్ తయారగును). తమలపాకు మొదటి సంవత్సరం తమలపాకు తోటలలో అవిశ మొక్కల మధ్య సాళ్లను చేసి సాళ్ల మధ్య మట్టిని చెక్కి అవిశ మొదళ్ల వద్దవేసి, కయ్యలు చేసి వాటి వద్ద 5 సెం.మీ లోతు 20 సెం.మీ దూరంలో ఎకరాకు 20,000 తమలపాకు తీగలను ఎన్నుకొని (6 నుండి 8 కణుపులు ఉండేటట్లు) నాటాలి. తీగలను నాటే ముందు 0.5 శాతం బోర్డో మిశ్రమం 250 పి.పి.ఎం. స్ట్రెప్టోసైక్లిన్ (250 మి.గ్రా లీటరు నీటికి) కలిపిన ద్రావణంలో 15-30 నిమిషాలు ముంచి శుద్ధిచేసి (100%×%20 సెం.మీ. దూరంలో) నాటుకోవాలి. విత్తనపు తీగను ఆరోగ్యవంతమైన తోట నుండి సేకరించాలి. తీగ నాటుటకు ముందే నీరు పెట్టడానికి అదే విధంగా మురుగు నీరు పోయే కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. 8-10 మీ. పొడవు సాలుకు ఒక పులక కాలువ ఉండేలా చూసుకోవాలి. అవిశలో కాండం తొలుచు పురుగు నివారణకు దీపపు ఎరలను ఏర్పాటు చేయాలి. రెండవ సంవత్సరం తోటలలో మొదటి సంవత్సరపు తోటలలో చేపట్టిన పనులు చేయాలి. ఆకులను ప్రతి నెలలో ఒకసారి కోయాలి. దానితో పాటుగా తీగలను దింపకం చేయాలి.



క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ (మధ్యకాలిక రకాల) నారును పోసుకొనే సమయం. కాప్సికం పాలీహౌస్‌లో సాగు చేసుకొనే కాప్సికం నారును నాటుకోవాలి. వంగ మరియు బెండ పంటలలో మొవ్వు మరియు కాయతొలుచు పురుగు నివారణకు తలవాల్చిన కొమ్మలను త్రుంచి, పుచ్చు కాయలను ఏరి నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా సైపర్ మెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటిలో కలిపి రెండుసార్లు 10 రోజుల వ్యవధిలో కాయలు కోసిన తర్వాత పిచికారీ చేయాలి. కందకు రెండవ పక్షంలో (80 రోజులకు) రెండవ దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. అన్నబేధి 5 గ్రా., నిమ్మఉప్పు 1గ్రా., జింక్ సల్ఫేటు 3 గ్రా., మెగ్నీషియం సల్ఫేటు 3 గ్రా., ఎలిగారం (బోరాన్) 3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో 2 నుండి 3 సార్లు పంటపై పిచికారి చేయాలి. వర్షాకాలంలో ఆకుమచ్చ తెగులును గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మునగ వార్షిక రకాలకు ఎకరానికి 250 గ్రా. గింజలను పాలిథీన్ సంచులలో గాని నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. పాలిథీన్ సంచులలో విత్తిన విత్తనాలను 35-40 రోజుల తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. విత్తనాలు మొలకెత్తడానికి 10-15 రోజుల సమయం పడుతుంది. బహువార్షిక రకాలను కూడా ఈ నెలలో నాటుకోవచ్చు. బహువార్షిక రకాలను 5-8 సెం.మీ. మందం మరియు 90-100 సెం.మీ. పొడవు గల కొమ్మ కత్తిరింపుల ద్వారా వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు కావాలి. పెండలంలో నాటిన 4045 రోజుల తరువాత కూలీలతో కలుపు తీయించాలి. రెండవ దఫాగా ఎకరానికి 28 కిలోల యూరియా, 18 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి తేలికపాటి తడి ఇవ్వాలి. చేమగడ్డలో వర్షాలు అధికమై గాలిలో తేమ అధికంగా ఉన్నపుడు ఆకుమచ్చ తెగులు త్వరగా వృద్ధి చెంది, ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి 20 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసి తెగులును అరికట్టవచ్చును. ఉల్లిలో బోదెలు 30 సెం.మీ. ఎడంలో చేసి బోదెకు రెండువైపులా 10 సెం.మీ. ఎడంలో నాటుకోవాలి. నారును 20 మి.లీ. మలాథియాన్ 10 గ్రా. కార్బెండజిమ్ 10 లీ. నీటిలో కలిపిన ద్రావణంలో 20 నిమిషాలు ముంచి నాటితే చీడపీడల బాధ తగ్గుతుంది. ఖరీఫ్ కాలంలో ఆగష్టు నెలలో మొదటి 15 రోజుల్లో, రబీలో డిసెంబర్ మొదటి పక్షంలో నాటుకుంటే మంచి దిగుబడులు వస్తాయి. కర్రపెండలం మొక్క చుట్టూ మొలిచిన కలుపును కూలీలతో తీయించి, మిగతా కలుపును ఎద్దులతో నడిచే గొర్రుతో లేదా పవర్‌వీడర్‌తోగాని అంతరకృషి చేయాలి. రెండవ పక్షంలో (నాటిన 60 రోజులకు) రెండవ దఫా ఎకరాకు 8 కిలోల నత్రజని మరియు 8 కిలోల పొటాష్ ఎరువులు (17.5 కిలోల యూరియా మరియు 13.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) మొక్కకు రెండువైపులా గుంతల్లో వేసి మట్టితో కప్పాలి. ఎరువులు వేసిన వెంటనే తేలికపాటి తడి ఇవ్వాలి. మొక్కకు బలంగా ఎదురెదురుగా వున్న రెండు కొమ్మలను ఉంచి మిగిలిన వాటిని తొలగించాలి. ప్రతి మొక్క చుట్టూ గొప్పు చేసి, మొక్క మొదట్లోకి మట్టిని ఎగదోయాలి. తెల్లదోమను నివారించడానికి డ్కెమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని 15%--%20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**పూల తోటలు:** గులాబి తోటల్లో వచ్చే నల్లమచ్చ మరియు ఆకు తినే పురుగు నివారణకు మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బెండజిమ్ 1 గ్రా. మరియు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. చామంతిలో నీరు నిలువ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా వాము పంటకు నేలను 2-3 సార్లు దున్ని తయారుచేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 5 టన్నుల పశువుల ఎరువుతో పాటు, 15 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి. పసుపులో కలుపుతీత, అంతర కృషి చేపట్టాలి. విత్తిన 30 రోజులకు మొదటి దఫా నత్రజని ఎరువు యూరియా రూపంలో ఎకరానికి 50 కిలోలు అదే మోతాదు వేపపిండితో కలిపి వేయాలి. అధిక తేమ శాతం వల్ల ఆశించే ఇనుపధాతు లోపమును 10 లీటర్ల నీటికి 50 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్/100 గ్రా. అన్నబేధిని 5 గ్రా. నిమ్మఉప్పుతో పాటు 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. ఆకులు ముదురు, లేత ఆకుపచ్చ చారలతో కనిపించినప్పుడు జింకుధాతు లోపముగా గుర్తించి లీటరుకి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌ను 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. పొగచూరు లక్షణాలతో నల్లి సోకినట్లయితే 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 5 మి.లీ. డ్కెకోఫాల్ లేదా 3 మి.లీ. జోలోన్ మరియు 0.5 మి.లీ. జిగురు లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు ఆశించినట్లయితే తగు సస్యరక్షణ చేపట్టాలి. మిరపలో సాలు తోటలకై రెండవ వారం వరకు విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చును. జూల్కెలో ఎదబెట్టిన సాలు తోటల్లో ఒత్తు పీకి, పాదుల మధ్య 30-45 సెం.మీ. దూరం ఉండేటట్లు చూడాలి. మొదటి దఫా ఎరువులను (65 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. ఆరువారాల వయస్సుగల నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. సూటి రకాల్కెతే పాదుకు రెండు మొక్కలు, సంకర రకాల్కెతే పాదుకు ఒక మొక్క చొప్పున నాటుకోవాలి. సాళ్ళ మధ్య 75 సెం.మీ., పాదుల మధ్య 30-45 సెం.మీ. ఎడం ఉండేటట్లు చూసుకోవాలి. నాటుటకు 10 రోజుల ముందే పొలంచుట్టూ 2-3 వరుసలలో జొన్న/ మొక్కజొన్నను రక్షక పంటగా విత్తుకోవాలి. పొలంలో అక్కడక్కడ ఆముదం, బంతి మొక్కలను ఆకర్షక పంటలుగా వేయాలి. నారువేర్లను ఇమిడాక్లోప్రిడ్ (5 మి.లీ./10 లీ.) మరియు కార్బెండజిమ్ (10 గ్రా./10 లీ.) కలిపిన మందు ద్రావణంలో 20 నిమిషాలు ముంచిన తరువాత నాటుకోవాలి.

# క్రెడిట్ కార్డులపై భారతీయులకు పెరుగుతున్న మోజు..

# 19 శాతం పెరిగిన సగటు వినియోగం

క్రెడిట్ కార్డులపై భారతీయులకు పెరుగుతున్న మోజు.. 19 శాతం పెరిగిన సగటు వినియోగం భారతదేశంలోని బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ వల్ల వినియోగదారులకు వివిధ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా లావాదేవీలు చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. డెబిట్ కార్డులను బ్యాంకు అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికీ బ్యాంకులు ఆటోమెటిక్‌గానే అందిస్తున్నాయి. అయితే గత ఐదేళ్ల నుంచి బ్యాంకులు క్రెడిట్ కార్డులను కూడా అదే స్థాయిలో అందిస్తున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులందరికీ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. భారతదేశంలోని బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ వల్ల వినియోగదారులకు వివిధ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా లావాదేవీలు చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. డెబిట్ కార్డులను బ్యాంకు అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికీ బ్యాంకులు ఆటోమెటిక్‌గానే అందిస్తున్నాయి. అయితే గత ఐదేళ్ల నుంచి బ్యాంకులు క్రెడిట్ కార్డులను కూడా అదే స్థాయిలో అందిస్తున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులందరికీ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో జూలైలో భారతీయ వినియోగదారులు తమ క్రెడిట్ కార్డ్ వినియోగంలో పెరుగుదలను ప్రదర్శించారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 19 శాతం పెరిగింది. ఎస్‌బీఐ సెక్యూరిటీస్ విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డ్ వినియోగదారుల మొత్తం ఖర్చు రూ. 1.7 ట్రిలియన్లకు చేరుకుంది.

ఈ నేపథ్యంలో భారతదేశంలో పెరిగిన క్రెడిట్ కార్డు వినియోగం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. క్రెడిట్ కార్డుల వినియోగంలో గణనీయమైన పెరుగుదలను చూస్తే ప్రతి అవసరానికి క్రెడిట్ కార్డ్‌లపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుతుందని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు

లావాదేవీల వాల్యూమ్‌ల విషయానికి వస్తే సంవత్సరానికి 39 శాతం పెరిగి జూలై 2024లో మొత్తం 38.4 కోట్ల లావాదేవీలకు చేరుకుంది. లావాదేవీల సంఖ్యలో ఈ పెరుగుదల క్రెడిట్ కార్డ్‌లను విస్తృతంగా తీసుకోవడంతో పాటు ప్రతి అవసరానికి వాటిని వినియోగించే వారి సంఖ్య కూడా పెరిగిందని పేర్కొంటున్నారు. భారతదేశంలో ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ ఖర్చు జూలై 24లో 19 శాతం పెరిగి రూ. 1.7 ట్రిలియన్లకు చేరుకుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. బ్యాంకులలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లావాదేవీల వాల్యూమ్‌ల పరంగా అగ్రగామిగా ఉందని దాని క్రెడిట్ కార్డ్‌లు నెలలో 9.9 కోట్ల లావాదేవీలను సులభతరం చేశాయని నివేదిక పేర్కొంది. ఐసిఐసిఐ బ్యాంక్ 7.1 కోట్ల లావాదేవీలతో దగ్గరగా ఉండగా, ఎస్‌బిఐ 6.3 కోట్ల లావాదేవీలతో మూడో స్థానంలో నిలిచింది. లావాదేవీ విలువ పరంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వినియోగదారులు జూలైలో తమ క్రెడిట్ కార్డ్‌ల ద్వారా మొత్తం రూ. 44,369 కోట్లు ఖర్చు చేశార్ను. అలాగే ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ వరుసగా రూ.34,566 కోట్లు, రూ.26,878 కోట్లతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అదనంగా సగటు లావాదేవీ విలువ కూడా జూలై 2024లో నెలవారీగా 1.4 శాతం స్వల్ప పెరుగుదలను సాధించింది. ఇది పది నెలల్లో ఏటీవీలో మొదటి పెరుగుదలను సూచిస్తుంది. మొత్తంమీద ఈ గణాంకాలను పరిశీలిస్తే భారతదేశంలో క్రెడిట్ కార్డ్ వినియోగంలో పెరుగుదలను గమనించవచ్చని నిపుణులు చెబుతున్నారు.




# వ్యాపారం

## మీకు బ్యాంకు లాకర్ ఉందా..?

## ఆ విషయాలు తెలియకపోతే మీ సొమ్ము ఫసక్..!




ప్రస్తుత రోజుల్లో ప్రజలకు బ్యాంకులపై నమ్మకం బాగా పెరిగింది. సాధారణంగా సొమ్మును బ్యాంకు ఖాతాల్లో ఉంచుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని అనుకుంటారు. అయితే విలువైన వస్తువులు, డాక్యుమెంట్లను భద్రపర్చడానికి కూడా ప్రజలు బ్యాంకులనే ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టించలేడు అనే నానుడికి తగ్గట్లు ఇంట్లో విలువైన వస్తువులు పోతే ఎలా? అనే ఉద్దేశంతో బ్యాంకుల్లోని లాకర్లలో బంగారం, ఆస్తి డాక్యుమెంట్ల వంటి వాటిని భద్రపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు లాకర్ నిర్వహణ విషయంలో తీసుకోవాల్సి జాగ్రత్తలను తెలుసుకుందాం. బ్యాంకు లాకర్‌ను ప్రతి ఒక్కరికీ బ్యాంకులు అందించవు. బ్యాంకుల్లో లాకర్లను తీసుకోవాలంటే ఖాత్హాదారులు కొన్ని నిర్ధిష్ట నియమాలను పాటించాల్సి ఉంటుంది. నగలు, ముఖ్యమైన పత్రాలు ఇతర విలువైన వస్తువులను భద్రపర్చడానికి బ్యాంక్ లాకర్ సురక్షితమైన ప్రదేశం. చాలా బ్యాంకులు వారి కస్టమర్లకు లాకర్లను అందిస్తాయి. అయితే వాటి లభ్యత భిన్నంగా ఉంటాయి. బ్యాంకు లాకర్‌ను ప్రతి ఒక్కరికీ బ్యాంకులు అందించవు. బ్యాంకుల్లో లాకర్లను తీసుకోవాలంటే ఖాత్హాదారులు కొన్ని నిర్ధిష్ట నియమాలను పాటించాల్సి ఉంటుంది. నగలు, ముఖ్యమైన పత్రాలు ఇతర విలువైన వస్తువులను భద్రపర్చడానికి బ్యాంక్ లాకర్ సురక్షితమైన ప్రదేశం. చాలా బ్యాంకులు వారి కస్టమర్లకు లాకర్లను అందిస్తాయి. అయితే వాటి లభ్యత భిన్నంగా ఉంటాయి.

మీ ఇంటికి సమీపంలో ఉన్న అద్భుతమైన సేవను అందించడానికి పేరుగాంచిన, మీరు ఇప్పటికే ఖాతాను కలిగి ఉన్న బ్యాంక్‌ని ఎంచుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. చాలా బ్యాంకులు కస్టమర్‌లు ముందుగా సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతా తెరవాలని కోరుతున్నాయి. అదనంగా వారు ఇటీవలి పాస్‌పోర్ట్-పరిమాణ ఫోటోతో పాటు, పాన్ లేదా ఆధార్ కార్డ్ వంటి గుర్తింపు, చిరునామా రుజువును అందించాలి. మీ ఇంటికి సమీపంలో ఉన్న అద్భుతమైన సేవను అందించడానికి పేరుగాంచిన, మీరు ఇప్పటికే ఖాతాను కలిగి ఉన్న బ్యాంక్‌ని ఎంచుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. చాలా బ్యాంకులు కస్టమర్‌లు ముందుగా సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతా తెరవాలని కోరుతున్నాయి. అదనంగా వారు ఇటీవలి పాస్‌పోర్ట్-పరిమాణ ఫోటోతో పాటు, పాన్ లేదా ఆధార్ కార్డ్ వంటి గుర్తింపు, చిరునామా రుజువును అందించాలి. లాకర్ కేటాయించిన తర్వాత కస్టమర్‌కు ప్రత్యేకమైన కీ అందిస్తారు. అయితే బ్యాంక్ మాస్టర్ కీని కలిగి ఉంటుంది. లాకర్ కేటాయించడానికి బ్యాంకులకు సాధారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా నగదు రూపంలో రీఫండ్ చేయగలిగే సెక్యూరిటీ డిపాజిట్ అవసరం. లాకర్ కేటాయించిన తర్వాత కస్టమర్‌కు ప్రత్యేకమైన కీ అందిస్తారు. అయితే బ్యాంక్ మాస్టర్ కీని కలిగి ఉంటుంది. లాకర్ కేటాయించడానికి బ్యాంకులకు సాధారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా నగదు రూపంలో రీఫండ్ చేయగలిగే సెక్యూరిటీ డిపాజిట్ అవసరం.

లాకర్‌ని ఉపయోగించడం కోసం నిబంధనలు, షరతులను వివరించే పత్రాన్ని బ్యాంక్ అందిస్తుంది. రెండు పార్టీలు ఈ చట్టబద్ధమైన ఒప్పందంపై సంతకం చేయాలి. లాకర్లు వివిధ పరిమాణాలలో అందుబాటులో ఉన్నాయి. కేటాయింపు అనేది లభ్యతపై ఆధారపడి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వెయిటింగ్ పీరియడ్ ఉండవచ్చు. లాకర్‌ని ఉపయోగించడం కోసం నిబంధనలు, షరతులను వివరించే పత్రాన్ని బ్యాంక్ అందిస్తుంది. రెండు పార్టీలు ఈ చట్టబద్ధమైన ఒప్పందంపై సంతకం చేయాలి.

# భారత్ ఘన విజయం..

# సెమీస్ ఆశలు సజీవం..?




మస్ట్‌గా గెలవాల్సిన మ్యాచ్‌లో భారత జట్టు ఘన విజయం సాధించింది. తొలుత భారీ స్కోర్ సాధించిన భారత జట్టు.. అనంతరం జింబాబ్వేను 184 పరుగులకు పరిమితం చేసింది. దీంతో సెమీస్ ఆశలను నిలుపుకుంది.

మస్ట్‌గా గెలవాల్సిన మ్యాచ్‌లో భారత జట్టు ఘన విజయం సాధించింది. తొలుత భారీ స్కోర్ సాధించిన భారత జట్టు.. అనంతరం జింబాబ్వేను 184 పరుగులకు పరిమితం చేసింది. దీంతో సెమీస్ ఆశలను నిలుపుకుంది. నెట్ రన్ రేట్ విషయంలో మాత్రం పెద్దగా విజయం సాధించలేకపోయింది.

చెన్నైలోని చేపాక్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ క్రమంలో ముందుగా టీమిండియా 20 ఓవర్లలో 4 వికెట్లకు 256 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 55 పరుగులు, హార్దిక్ పాండ్యా 50 నాటౌట్, తిలక్ వర్మ 44 నాటౌట్ పరుగులు చేశారు. జింబాబ్వే బౌలర్లలో నలుగురు ఒక్కొక్కరు ఒక్కో వికెట్ తీసుకున్నారు.

రెండు జట్ల ప్లేయింగ్ 11..

భారత్ (ప్లేయింగ్ సంజు శాంసన్(కీపర్), అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చకరవర్తి, జస్ప్రీత్ బుమ్రా.

'ఆ ఇద్దరు వేస్ట్, అర్జంటుగా పీకేయండి'

జింబాబ్వే (ప్లేయింగ్ ౩×): తడివానాషే మారుమణి(కీపర్), బ్రియాన్ బెన్నెట్, డియోన్ మైయర్స్, ర్యాన్ బర్ల్, సికందర్ రజా(కెప్టెన్), టోనీ మునియోంగా, తషింగా ముసెకివా, బ్రాడ్ ఎవాన్స్, టినోటెండా మపోసా, బ్లెస్సింగ్ ముజారబానీ, రిచర్డ్ నగరవ.

# క్రీడలు

## ఆ రికార్డును బద్దలు కొట్టిన అభిషేక్ శర్మ, సంజూ జోడీ..




ఆ రికార్డును బద్దలు కొట్టిన అభిషేక్ శర్మ, సంజూ జోడీ..

టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ జింబాబ్వేతో జరిగిన కీలక మ్యాచ్‌లో అదిరిపోయే ఆరంభం చేసింది. ఓపెనర్లుగా బరిలోకి దిగిన సంజూ శాంసన్ ఉ అభిషేక్ శర్మ జోడీ ఓపెనింగ్ వికెట్‌కు కొత్త రికార్డు నెలకొల్పింది. ఈ టోర్నీలో తొలిసారిగా భారత ఓపెనర్లు ఇంత దూకుడుగా బ్యాటింగ్ చేసి భారీ భాగస్వామ్యం నెలకొల్పారు.

టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ జింబాబ్వేతో జరిగిన కీలక మ్యాచ్‌లో అదిరిపోయే ఆరంభం చేసింది. ఓపెనర్లుగా బరిలోకి దిగిన సంజూ శాంసన్ ఉ అభిషేక్ శర్మ జోడీ ఓపెనింగ్ వికెట్‌కు కొత్త రికార్డు నెలకొల్పింది. ఈ టోర్నీలో తొలిసారిగా భారత ఓపెనర్లు ఇంత దూకుడుగా బ్యాటింగ్ చేసి భారీ భాగస్వామ్యం నెలకొల్పారు.

ఇండియా ఙం జింబాబ్వే మ్యాచ్‌లో సంజూ శాంసన్ ఉ అభిషేక్ శర్మల మధ్య 48 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. ఇది టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ తరఫున ఇప్పటివరకు వచ్చిన అతిపెద్ద ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్. టోర్నీలో ముందుగా ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో భారత ఓపెనర్లు ఇంత స్కోర్ కూడా సాధించలేకపోయారు. ఈ భాగస్వామ్యంతో పవర్‌ప్లేలో భారత్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది.

సంజూ ఉ అభిషేక్‌ల అత్యుత్తమ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్..

జింబాబ్వేతో మ్యాచ్‌లో 23 బంతుల్లో 48 పరుగులు జోడించారు. ఇందులో సంజూ శాంసన్ 15 బంతుల్లో 24 పరుగులు చేయగా, అభిషేక్ శర్మ 8 బంతుల్లో 17 పరుగులు చేశాడు. ముజరబానీ బౌలింగ్‌లో సంజూ ఔట్ కావడంతో ఈ ఓపెనింగ్ భాగస్వామ్యం ముగిసింది.

27వ పరుగుకే రికార్డు బ్రేక్..

ఈ భాగస్వామ్యం మొత్తం 48 పరుగులకు చేరుకున్నప్పటికీ, 27వ పరుగుకే ఈ టోర్నీలో భారత్‌కు ఉన్న గత ఓపెనింగ్ రికార్డును దాటేశారు. అంటే ఇప్పటివరకు భారత ఓపెనింగ్ జోడీ ఎంతగా విఫలమైందో ఈ ఒక్క మ్యాచ్ స్పష్టంగా చూపించింది.

గత ఐదు మ్యాచ్‌ల కంటే భారీగా జింబాబ్వేపై ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్

ఈ జింబాబ్వే మ్యాచ్‌లో వచ్చిన 48 పరుగుల ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్, భారత్ గత ఐదు మ్యాచ్‌లలో ఓపెనర్లు చేసిన మొత్తం పరుగుల కంటే ఎక్కువ. గత ఐదు మ్యాచ్‌ల్లో భారత ఓపెనర్లు కలిపి కేవలం 34 పరుగులు మాత్రమే జోడించారు.

అభిషేక్ శర్మలో కనిపించిన మార్పు..

సంజూ శాంసన్ ఔట్ అయిన తర్వాత కూడా అభిషేక్ శర్మ క్రీజ్‌పై నిలబడి నిలకడగా ఆడాడు. గత నాలుగు ఇన్నింగ్స్‌లో కనిపించిన అభిషేక్ కంటే జింబాబ్వే మ్యాచ్‌లో పూర్తిగా భిన్నంగా కనిపించాడు. ఆ తర్వాత ఈశాన్ కిషన్‌తో కలిసి అభిషేక్ పవర్‌ప్లేలోనే భారత్ స్కోరును 80 పరుగుల వరకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాడు.

# పెళ్లి ఫోటోలు పంచుకున్న విజయ్ దేవరకొండ..





పెళ్లి ఫోటోలు పంచుకున్న విజయ్ దేవరకొండ.. చూడ చక్కని జంట! టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మోస్ట్ రూమర్డ్ జంటగా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ , రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మోస్ట్ రూమర్డ్ జంటగా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ , రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 2018లో వచ్చిన 'గీతాగోవిందం' సినిమాతో తమ అద్భుతమైన ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇక అప్పటినుంచి రిలేషన్ కొనసాగిస్తున్న వీరిద్దరూ మీడియా కంట పడకుండా జాగ్రత్తపడ్డారు .కానీ అభిమానులు ఊరుకుంటారా? "విరోష్" అంటూ ఈ జంటకు ముద్దుగా పేరు కూడా పెట్టేశారు. ఇక ఎప్పుడెప్పుడు తమ బంధాన్ని అధికారికంగా ప్రకటిస్తారని ఎదురుచూసిన అభిమానులకు శుభవార్త తెలుపుతూ ఫిబ్రవరి 26న వివాహ బంధంలోకి అడుగుపెడుతున్నాము "ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్" అంటూ అభిమానులు ప్రేమగా పెట్టిన పేరును స్వీకరిస్తున్నాం అంటూ ప్రకటించారు.

# సాగర కన్యగా ఇస్మార్ట్ బ్యూటీ..!



ఒంటికి అంటుకుపోయినట్టుగా వేసుకున్న అమ్మడి డ్రెస్.. పరువాలకు పనిచెబుతూ నభా చేస్తున్న ఈ గ్లామర్ షో ఆమెకు మంచి మైలేజ్ తెచ్చి పెట్టేలా చేస్తుంది. ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ చేసిన తక్కువ సినిమాలతోనే తెలుగులో మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకుంది. కన్నడలో వరుస 3 సినిమాలు చేసి ఆ తర్వాత తెలుగు తెరకు పరిచయమైన అమ్మడు ఐదేళ్ల కెరీర్ లో 7 సినిమాలు చేసింది. వాటిలో ఇస్మార్ట్ శంకర్ తప్ప మరో సినిమా ఆమెకు క్రేజ్ తీసుకు రాలేదు. 2021 లో మ్యాస్ట్రో సినిమా చేసిన నభా నటేష్ ఆ తర్వాత ఒక్క ఛాన్స్ కూడా అందుకోలేదు. మధ్యలో ఒక యాక్సిడెంట్ వల్ల ఆడియన్స్ కు దూరంగా ఉన్న అమ్మడు ఫైనల్ గా మళ్లీ తన గ్లామర్ ట్రీట్ తో అలరిస్తుంది. డంకీలో టామ్ క్రూజ్ స్టంట్ కావాలన్న ఫ్యాన్ సినిమాలు చేసినా చేయకపోయినా నభా నటేష్ సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ మాత్రం అదరగొట్టేస్తుంది. అమ్మడు చేస్తున్న ఈ ఫోటో షూట్స్ చూసిన ఎవరైనా సరే ఆమె మాయలో పడక తప్పదు. సినిమా ఛాన్స్ లు రావట్లేదా లేక తనే కావాలని చేయట్లేదా అన్నది తెలియదు కానీ ఫోటో షూట్స్ తోనే సరి పెట్టుకుంటుంది నభా నటేష్. ఇక లేటెస్ట్ గా స్కిన్ టైట్ డ్రెస్ తో మరోసారి వావ్ అనిపించేలా చేసింది అమ్మడు. ఒంటికి అంటుకుపోయినట్టుగా వేసుకున్న అమ్మడి డ్రెస్.. పరువాలకు పనిచెబుతూ నభా చేస్తున్న ఈ గ్లామర్ షో ఆమెకు మంచి మైలేజ్ తెచ్చి పెట్టేలా చేస్తుంది. క్రీం కలర్ డ్రెస్ లో సాగర కన్యలా అలా నభా చూసే చూపులకు ఎలాంటి వారైనా సరే డిస్టర్బ్ అవ్వాల్సిందే అని చెప్పొచ్చు. సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ వల్లే 5 మిలియన్స్ దగ్గర దాకా ఫాలోవర్స్ ని ఏర్పరచుకుంది అమ్మడు. ఏరుకున్న హీరో ప్రస్తుతం నభా నటేష్ లేటెస్ట్ ఫోటో షూట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అమ్మడు చేస్తున్న ఈ ఫోటో షూట్స్ తోనే ఇంత హంగామా సృష్టిస్తుంటే నభా వరుస సినిమాలు చేస్తే మాత్రం స్టార్ రేంజ్ కి వెళ్లడం పక్కా అని చెప్పొచ్చు. ఇక అమ్మడి సినీ కెరీర్ అంత దూకుడుగా లేకపోయినా ఆమె చేస్తున్న ఫోటో షూట్స్ తోనే నభా గ్రాఫ్ పెరుగుతుంది. కచ్చితంగా కొద్దిగా వెయిట్ చేస్తే మాత్రం నభా నటేష్ కి మంచి అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు. అప్పటిదాకా నభా నటేష్ ఫోటో షూట్స్ తోనే ఆమె ఫ్యాన్స్ అడ్జెస్ట్ అవ్వాల్సిందే మరి.

# రష్మికకు మద్దతుగా నాగచైతన్య-మృణాల్

రష్మిక మందన్న డీప్‌ఫేక్ వీడియో వైరల్ కావడంతో చాలా మంది కృత్రిమ మేధస్సును తప్పుగా ఉపయోగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ మాత్రమే కాదు, రష్మిక మందన్న స్నేహితులు సహచరులు పెద్ద ఎత్తున మద్దతుగా ముందుకు వచ్చారు. రష్మిక డీప్‌ఫేక్ వీడియోని నిజమైనదిగా అమాయ ప్రజలు భావించే వీలుంది. అందుకే రష్మిక వెంటనే వీడియోపై స్పందించారు. ఇప్పుడు అక్కినేని నాగ చైతన్య సహా మృణాల్ ఠాకూర్, చిన్మయి శ్రీపాద వంటి చాలా మంది ప్రముఖులు కృత్రిమ మేధస్సు దుర్వినియోగం గురించి మాట్లాడటానికి ముందుకు వచ్చారు. %ూaజవతీఅంవఎవల్ూశ్రీంశీ =ఝుం% - రష్మిక ఫేక్ వీడియో.. ఒరిజినల్ గర్ల్ ఏమంది అంటే? మార్ఫింగ్ ఫోటోపై రష్మిక చేసిన ట్వీట్‌కు ప్రతిస్పందనగా నాగ చైతన్య ఇలా రాశాడు. "టెక్నాలజీని ఎలా దుర్వినియోగం చేస్తున్నారో చూడటం నిజంగా నిరుత్సాహపరుస్తుంది. భవిష్యత్తులో ఇది ఏ విధంగా అభివృద్ధి చెందుతుందోననే ఆలోచన మరింత భయానకంగా ఉంది. ఘటనపై చర్యలు తీసుకోవాలి.. ఇలాంటివి ఆపేందుకు చట్టం చేయాలి. దీని బారిన పడే వ్యక్తులను రక్షించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి" అని రాసారు. తనకు మద్దతుగా నిలిచినందుకు చైతన్యకు రష్మిక ధన్యవాదాలు తెలిపింది.వార్నీ.. ఈ పొలిమేర చాలా దూరం వెళ్లేలా ఉందే! రష్మిక ఘటన అనంతరం మృణాల్ ఠాకూర్ సోమవారం అర్థరాత్రి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఒక నోట్ రాశారు. అందులో ఇలా ఉంది. "ఇలాంటివాటిని ఆశ్రయించే వ్యక్తులకు సిగ్గుండాలి. అలాంటి వారిలో మనస్సాక్షి అస్సలు ఉండదని ఇది చూపిస్తుంది. ఇప్పటివరకు మనం చాలా గ్లింప్సెస్ చూసిన ఈ సమస్యను పరిష్కరించినందుకు ఏరష్మిక మందనకు ధన్యవాదాలు. మనం మౌనంగా ఉంటున్నాం. ప్రతిరోజూ మహిళా నటీనటుల మార్ఫింగ్, ఎడిట్ చేయబడిన వీడియోలు ఇంటర్నెట్‌లో ప్రత్యక్షమవుతూనే ఉన్నాయి. అతుకులు వేసిన శరీర భాగాలను జూమ్ చేస్తూ.. సోషల్ మీడియాల్లో తిరుగుతూనే ఉన్నాయి. మనం ఒక సంఘంగా, సమాజంగా ఎటువైపు పయనిస్తున్నాము? అన్నది ముఖ్యం. మనం ప్రముఖంగా నటీమణులం కావచ్చు కానీ రోజు చివరిలో మనలో ప్రతి ఒక్కరూ మనుషులం. మనం దాని గురించి ఎందుకు మాట్లాడటం లేదు? మౌనంగా ఉండకండి.. ఇప్పుడు సమయం ఇంకా లేదు! అని మృణాల్ రాసారు. విశ్వక్ 'గామి'.. రన్ టైమ్ ఫిక్స్ దేశవ్యాప్తంగా అవగాహన కల్పించాలి ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు గాయని చిన్మయి శ్రీపాద %శ%పై ఒక నోట్ రాశారు. ఆమె %శ% లో ఇలా రాసింది. "చాలా నెలల క్రితం, జైలర్ నుండి కావాలాకి ప్రదర్శించిన %ూx% అవతార్‌లో మనందరికీ అత్యంత ఇష్టమైన నటీమణుల్లో ఒకరి వీడియో విడుదలైంది. అది ఆమె కాదు. ఇది డీప్ ఫేక్. కావాలా డీప్ ఫేక్ రెండరింగ్‌లో ఉపయోగించేందుకు శ్రీమతి సిమ్రాన్ తన పోలికను ముందుగానే అంగీకరించిందో లేదో ఎవరికీ ఖచ్చితంగా తెలియదు. ఆమె తన సోషల్ మీడియా పేజీలలో కూడా షేర్ చేసింది. నడుము, నాభి అందాలతో కవ్వింపులు ఇప్పుడు మరో డీప్‌ఫేక్ వీడియో తెరపైకి వచ్చింది. రష్మిక బాధితురాలు. నేను ఆమె ఇన్‌స్టాగ్రామ్ కథనాన్ని చూశాను. అక్కడ ఆమె నిజంగా కలవరపడుతోంది. ప్రతిరోజూ మహిళల శరీరాలు దోపిడీకి గురవుతున్న దేశంలో, డీప్ ఫేక్ వాళ్లు లక్ష్యంగా చేసుకోవడానికి వేధించడానికి బ్లాక్‌మెయిల్ చేయడానికి ఉపయోగించే నెక్స్ట్ లెవల్ ఆయుధం. అమ్మాయిలను బలవంతంగా దోచుకోవడం, బ్లాక్‌మెయిల్ చేయడం, అత్యాచారం చేయడం, ఒక చిన్న గ్రామం లేదా పట్టణంలోని వారి క్లూ లేని కుటుంబాలు మానమ్ లేదా గౌరవం ఎప్పుడు ప్రమాదంలో పడుతుందో అర్థం చేసుకోలేరు. రుణ యాప్‌లు పోర్న్ ఫోటోల ద్వారా వారి ముఖాల ఫోటోషాప్ చేసిన ఫోటోలతో రుణగ్రహీతలను వేధిస్తాయి. వారు దానితో వేగలేరు. కానీ ఒక డీప్ ఫేక్ అనేది సాధారణ శిక్షణ లేని కంటికి గుర్తించడం చాలా కష్టంగా ఉంటుంది. ప్రతి ఒక్కరికి అధిక-ప్రదర్శనలు ఉండవు. దేశవ్యాప్త అవగాహన ప్రచారం అవసరమని నేను నిజంగా భావిస్తున్నాను. దీని ద్వారా అవగాహన కల్పించడానికి అత్యవసరంగా ప్రారంభించాలి.





# బుల్లి తెర నటి సూపర్ హాట్ ట్రీట్!

బుల్లి తెర భామలు కూడా హీరోయిన్లకు ఏమాత్రం తక్కువ కాదు. అవకాశం రాక బుల్లి తెరపై ఉండాల్సి వచ్చింది. లేకుంటే? వెండి తెరపై అంతకు మించిన గ్లామర్ ట్రీట్ తో అలరించే భామలెంతో మంది ఉన్నారు. బుల్లి తెరపై గ్లామర్ కి ఆస్కారం లేదు కాబట్టి చాలా మంది భామలు ఆఫ్ ది స్క్రీన్ లోనూ అంతే ట్రెడీషనల్ గా కనిపిస్తుంటారు. ఆ ఫ్ ది స్క్రీన్ లోనూ బోల్డ్ బ్యూటీలుగా ఫేమస్ అయితే ఆ ప్రభావం సీరియల్స్ అవకాశాలపై పడుతుంది. డంకీలో టామ్ క్రూజ్ స్టంట్ కావాలన్న ఫ్యాన్ కానీ ఈ నటి మాత్రం అవేం పట్టించుకోకుండానే గ్లామర్ ఎలివేషన్ లో సత్తా చాటింది. 'గుప్పెడంత మనసు' సీరియల్ నటి జ్యోతిరాయ్ సుపరిచితులే. సీరియల్స్ లో వయసు ముదురిన పాత్రలు పోషిస్తుంటుంది. అమ్మ..అక్క.వదిన అంటూ డీసెంట్ పాత్రల్లో కనిపిస్తుంటుంది. కానీ సొగసరి ఆఫ్ ది స్క్రీన్ మాత్రం ఆ రోల్స్ కి భిన్నంగా గ్లామర్ ట్రీట్ తో అలరిస్తుంది. కన్నడ బోల్డ్ అటెంప్ట్ చూసి అంతా స్టన్ అవుతున్నారు. %ూశ్రీంశీ =ఝుం% - థియేటర్లో విసిరేసిన డబ్బులు ఏరుకున్న హీరో వివరాల్లోకి వెళ్తే జ్యోతిరాయ్' ప్రెట్టి గర్ల్' అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. అలాగే 'మాస్టర్ పీస్' అనే సినిమాలోనూ నటిస్తోంది. ఈ సినిమా దర్శకుడితో అమ్మడు డీప్ లవ్ లో ఉన్నట్లు కథనాలు వెడెక్కిస్తున్నాయి. తాజాగా అమ్మడు ఇన్ స్టాని షేక్ చేసే కొన్ని స్టిల్స్ లో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా స్కిన్ టైట్ ఫిట్ దుస్తుల్లో అందాల వడ్డనతో విందు ఇచ్చింది. నాభి అందాల్ని హైలైట్ చేస్తూ కెమెరాకి ఫోజులిచ్చింది. భారీగా మ్యాకప్ తో అమ్మడు వయసును పూర్తిగా దాచేసింది. ఈమె సీరియల్స్ చేసే జ్యోతిరాయ్ నా? అన్న సందేహం కలగక మానదు . ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. జ్యోతి ఫాలోవర్లు తనివి తీరా చూసి తరిస్తున్నారు. ఇలాంటి పిక్స్ మోర్ అండ్ మోర్ కావాలంటూ కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.